

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

గురువారం

05 జూన్ 2025 పేజీలు : 08


ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్తకు తోడుంటాం

## ప్రజలకు సేవ చేయకపోతే.. వెనుకడిపోతాం



రూరల్ కూటమి నాయకుల ఆత్మీయ సమావేశంలో ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి





- ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజల్లోకి తీసుకువెళ్లాలి
- వెన్నుపోటుదారులకు ప్రజలు 2024లోనే బుద్ధి చెప్పారు
- ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న ప్రభుత్వం మనది
- తెలుగుదేశం వంటి క్రమశిక్షణ పార్టీలో నా చేరిక ఆలస్యమైంది


నెల్లూరు, మేజర్‌న్యూస్ :

రాజకీయాల్లో ప్రజలకు సేవ చేయకపోతే వెనుకబడిపోతామని, నిత్యం సేవ చేయడమే మన బాధ్యత అని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ప్రజలు వారి ఓటుతో తమకు గెలుపును అందించి ఇక్కడి దాకా తీసుకువచ్చారని ఆయన పేర్కొన్నారు. బుధవారం నెల్లూరు కనుపర్తిపాడులోని వీపీఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో రూరల్ నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డితో కలిసి ఎంపీ వేమిరెడ్డి పాల్గొన్నారు. ముందుగా సభా ప్రాంగణానికి చేరుకున్న నేతలకు నాయకులు, కార్యకర్తలు అపూర్వ స్వాగతం పలికారు. అనంతరం ఎన్‌టీ రామారావు విగ్రహానికి నివాళులర్పించి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో కష్టపని పని చేసిన కూటమి నాయకులను, కార్యకర్తలను మరొకసారి కలుసుకోవడం

-మిగతా 7 లో

నేడు కాకాణి కేసులో..

## కీలక ఉత్తర్వులు



నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :

మైనింగ్ వ్యవహారాలలో అవినీతికి అక్రమాలకు పాల్పడ్డారని పొదలకూరు పోలీసులు పెట్టిన కేసులో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి సంబంధించిన రెండు ప్రధానమైన పిటిషన్‌లపై గురువారం ఉత్తర్వులు వెలువడనున్నాయి. ఈ కేసులో కాకాణికి బెయిల్ ఇవ్వాలా.. వద్దా.. అనేది ఒకటైతే కాకాణిని పోలీస్ విచారణకు అనుమతించాలా.. వద్దా.. అనే అంశాలపై నేడు ఉత్తర్వులు వెలువడనున్నాయి. కాకాని గోవర్ధన్ రెడ్డి మైనింగ్

-మిగతా 2లో

దివ్యాంగులకు

## తోడుగా ఉంటాం



- దివ్యాంగుల బాధలను కొంతైనా తీర్చాలన్న సంకల్పంతో సాగుతున్నాం : ఎంపీ వేమిరెడ్డి
- వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 100 మంది దివ్యాంగులకు ట్రై సైకిళ్ల అందజేత
- ఎంపీ పదవికి వన్నె తెచ్చిన వ్యక్తి : ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

2 లో

ఆర్థిక ఇబ్బందుల సంక్షోభంలో..

## ప్రైవేట్ నర్సింగ్ విద్యాసంస్థలు

ఏపీ నర్సింగ్ ఇన్‌స్టిట్యూషన్ మేనేజ్మెంట్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ప్రభుదాస్



నెల్లూరు/వేదాయపాళెం, మేజర్‌న్యూస్ :

రాష్ట్రంలో ఉన్న ప్రైవేట్ నర్సింగ్ విద్యాసంస్థలు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయని ఏపీ నర్సింగ్ ఇన్‌స్టిట్యూషన్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి ప్రభుదాస్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. హాస్టల్లో ఉన్న విద్యా ర్థులకు రావాల్సిన బకాయిలు గత ఐదేళ్లుగా ఇవ్వ లేదని, 2024-25 విద్యాసంవత్సరానికి 2024-25 విద్యాసంవత్సరానికి స్పెషల్ ఫీజు

కూటమి ప్రభుత్వ ఏడాది పాలనే..

## వైసీపీకి సమాధానం



2లో

- సంపద సృష్టికర్త సీఎం చంద్రబాబు
- నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాల కల్పనకు పెద్దపీట
- ఎన్నికల మేనిఫెస్టోలో 70 శాతం హామీలను ఏడాదిలోనే అమలు చేశారు
- ఏడాది కాలంలో కోవూరులో అభివృద్ధి జాతర
- ఎంపీ వేమిరెడ్డి సహకారంతో జిల్లాకు కంపెనీలు
- మీడియాతో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా సాగుతోందని కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. బుధవారం నగరంలోని వీపీఆర్ నివాసంలో ఆమె మీడియాతో మాట్లాడారు. ఈ ఏడాది కాలంలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి అంశాలను వివరించారు.

## 'వెన్నుపోటు దినం' సక్సెస్

వివరాలు 8లో



- సునామీలా.. వేలాదిగా తరలి వచ్చిన వైస్సార్సీపీ కార్యకర్తలు
- కూటమి ప్రభుత్వం దొంగ హామీలను నిరసిస్తూ.. ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో కార్యకర్తలు భారీ ర్యాలీ
- కలెక్టర్‌కు ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి వినతి పత్రం

# కూటమి ప్రభుత్వ ఏడాది పాలనే.. వైసీపీకి సమాధానం




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా సాగుతోందని కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. బుధవారం నగరంలోని వీపీఆర్ నివాసంలో ఆమె మీడియాతో మాట్లాడారు. ఈ ఏడాది కాలంలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను, కోవూరు నియోజకవర్గంలో చేపట్టిన అంశాలను వివరించారు. 2024లో జెండా మోసిన నాయకులు, కార్యకర్తల వల్లే ఘన విజయం సాధించామన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ.. సీఎం చంద్రబాబు ముందుకు సాగుతున్నారన్నారు. ఇటీవల మహానాడును ఎంతో ఘనంగా నిర్వహించుకోవడం పార్టీ బలోపేతానికి నిదర్శనమన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి వైసీపీ నాయకుల కళ్లకు కనిపించడం లేదా.. అని ప్రశ్నించారు. తొలి ఏడాది కాలంలోనే 70శాతం హామీలు అమలు చేసిన ప్రభుత్వం తమదని వెల్లడించారు. కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే స్థాయి వైసీపీ నాయకులకు లేదని మండిపడ్డారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన వెంటనే 3 వేలు ఉన్న పెన్షన్‌ను 4 వేలు, 6 వేలకు పెంచిన ఘనత సీఎం చంద్రబాబుకే చెందుతుందన్నారు. రూ.1000 పింఛను పెంచడానికి గత ప్రభుత్వానికి 5 ఏళ్లు పట్టిందన్నారు. ప్రతి నెలా పింఛన్ల పంపిణీలో తాము భాగస్వాములు అవుతున్నామని గర్వంగా చెప్పగలమన్నారు. ల్యాండ్ యాక్ట్‌ను రద్దు చేశామన్నారు. ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని అమలు చేశామన్నారు. నిరుద్యోగ యువత కోసం 16 వేల డీఎస్సీ ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చింది తమ ప్రభుత్వమేనని చాటారు. మత్స్యకారుల సేవలో కార్యక్రమం కింద వేట నిషేధ సమయంలో ఇచ్చే 10 వేల సహాయాన్ని 20 వేలకు పెంచి అందించారన్నారు. జూన్ 12 నుంచి తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలు అమలు చేయనున్నారని వివరించారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించనున్నారు. మంత్రి నారా లోకేష్ విద్యా విధానాన్ని సంపూర్ణంగా మార్చి విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారని చెప్పారు. అస్తవ్యస్తంగా ఉన్న రహదారులను బాగు చేసి గుంతల రహిత ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దారన్నారు. నమ్మకం పెట్టుకున్న జనాలకు ఆపద్బాంధవులుగా నిలిచారని చెప్పారు. ప్రభుత్వం వచ్చిన వెంటనే ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేశామన్నారు. గత ప్రభుత్వం పేదల నోటికాడి కూడును తీసేస్తే తాము వచ్చిన వెంటనే 200 అన్నా క్యాంటీన్లను తిరిగి ప్రారంభించామని, ఆర్థిక ఒడిదుడుకులతో నడుస్తున్న రాష్ట్రాన్ని బాగు చేసుకుంటూ సంక్షేమం, అభివృద్ధిని సమపాళ్లతో అమలు చేస్తున్నారని చెప్పారు. గత ప్రభుత్వం కార్పొరేషన్లను నిర్వీర్యం చేస్తే మన ప్రభుత్వం వచ్చిన వెంటనే బీసీ, ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ల ద్వారా బడుగు బలహీన వర్గాలకు రుణాలు ఇచ్చిందన్నారు. గతంలో తాగడానికి నీళ్లు లేవనే పరిస్థితి నుంచి పుష్కలంగా నీరు ఉన్న స్థితికి చేరుకున్నామని, ఎన్నికల ప్రచారం సందర్భంగా అనేక గ్రామంలో స్మశానాలు లేవన్న సమస్యను గుర్తించామని చెప్పారు. వచ్చే వర్షాకాలంలోపు స్మశానాలు ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. ధాన్యం సేకరించిన 24 గంటల్లో రైతుల అకౌంట్లలో డబ్బులు జమ చేస్తున్న ప్రభుత్వం తమదని వెల్లడించారు. గత ప్రభుత్వం నిలిపివేసిన ముదివర్తి కాజ్‌వేను కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే పనులు ప్రారంభించి చేస్తున్నామన్నారు. కోవూరు నియోజకవర్గానికి ప్రధానమైన కనిగిరి రిజర్వాయర్‌ను 40 కోట్లతో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వానికి ఎస్టిమేషన్స్ ఇచ్చామన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే కోవూరులో పంట కాలువల్లో పూడికలు తీయించామని, ప్రస్తుతం కూడా మరొకసారి పూడికలు తొలగిస్తామన్నారు. గత ప్రభుత్వం హౌసింగ్ విభాగాన్ని అస్తవ్యస్తం చేసిందని, దాన్ని సరి చేస్తూ అర్హులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తున్నామన్నారు. అలాగే ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కాని కోవూరు షుగర్ ఫ్యాక్టరీ కార్మికుల బకాయిల విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించామన్నారు. ఈ షుగర్ ఫ్యాక్టరీ స్థానంలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా పరిశ్రమలు తీసుకువస్తామని వెల్లడించారు. నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో బుచ్చి–ఊటుకూరు రహదారికి రూ.49 కోట్ల నిధులు సంపాదించామన్నారు. ఈ ఏడాది కాలంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి జిల్లాకు లక్ష కోట్ల విలువైన బీపీ సెల్ కంపెనీని తీసుకువచ్చారని వివరించారు. ఇక వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కోవూరులో 200 మంది దివ్యాంగులకు ట్రై సైకిల్లు అందించామన్నారు. మహిళల కోసం ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేశామన్నారు. విపిఆర్ అమృత ధార వాటర్‌ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలే కల్పనగా 175 నియోజకవర్గాల్లో 175 ఎమ్ఎస్ఎమ్ఈ పార్క్‌ల ఏర్పాటుకు కృషి చేస్తున్నారని, ఇప్పటికే అనేక ప్రాంతాల్లో ఈ పార్కులు ప్రారంభించారన్నారు. చంద్రబాబు సంపద సృష్టిస్తూ.. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పరుస్తున్నారన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది మాత్రమే అయ్యిందని, ఇంకా నాలుగేళ్ల పాలన ఉందన్నారు. రాబోయే రోజుల్లో సీఎం చంద్రబాబు సారథ్యంలో, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ సహకారంతో, లోకేష్ ఆలోచనలతో రాష్ట్ర మరింత అభివృద్ధి చెందుతుందని ఆమె స్పష్టం చేశారు.

# దివ్యాంగులకు తోడుగా ఉంటాం

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** దివ్యాంగుల కళ్లలో ఆనందం చూసేందుకు.. వారికి తోడుగా నిలిచేందుకు ఎలక్ట్రికల్ ట్రై సైకిళ్ల అందజేత కార్యక్రమం నిర్వహిస్తున్నామని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంతో దివ్యాంగులు పడుతున్న అవస్థలను ప్రత్యక్షంగా చూసి ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన వివరించారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 100 మంది దివ్యాంగులకు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, గిరిధర్‌రెడ్డిలతో కలిసి బుధవారం వీపీఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్ల అందజేత కార్యక్రమం నిర్వహించారు. ట్రై సైకిళ్లు అందుకున్న దివ్యాంగులు చెమర్చిన కళ్లతో ఎంపీ వేమిరెడ్డికి తమ కృతజ్ఞతలు తెలియజేశారు. ఇన్నాళ్లు తమను పట్టించుకున్నవారు లేరని, తొలిసారి సొంత నిధులతో ఆదుకుంటున్న ఆయనకు పాదాభివందనాలు చేశారు. ముందుగా సభా ప్రాంగణానికి చేరుకున్న ఎంపీ వేమిరెడ్డికి, ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డికి నాయకులు, కార్యకర్తలు స్వాగతం పలికారు. అనంతరం ఎంపీ, ఎమ్మెల్యే ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ట్రై సైకిళ్ల వద్దకు వెళ్లి దివ్యాంగులను ఆప్యాయంగా పలకరించారు. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వారికి భరోసా ఇచ్చి ట్రై సైకిల్ ఉపయోగంపై వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. దివ్యాంగుల్లో కదలిక తెచ్చి వారు.. ఆత్మస్థైర్యంతో జీవించేందుకు ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టామన్నారు. ఉదయగిరి ప్రాంతంలో దివ్యాంగులను చూసి చలించిపోయామని, అందుకు ప్రతిరూపమే ఈ కార్యక్రమమన్నారు. ఇప్పటివరకు జిల్లావ్యాప్తంగా దాదాపు 850 మందికి ట్రై సైకిళ్లు అందించామని, ఈరోజు రూరల్ నియోజకవర్గంలో 100 మందికి పంపిణీ చేశామన్నారు. ట్రై సైకిళ్ల నిర్వహణ కూడా ఫౌండేషన్ తరఫునే చేపడతామని, ఎక్కడ ఇబ్బందులు వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఎవరైనా మిస్ అయి ఉంటే తమకు తెలియజేస్తే ట్రై సైకిల్ అందజేస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికే



జిల్లావ్యాప్తంగా 170కి పైగా వాటర్‌ప్లాంట్లను ఏర్పాటు చేసినట్లు వివరించారు. జిల్లా ప్రజల సంక్షేమం కోసం మరిన్ని కార్యక్రమాలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ.. నెల్లూరు పార్లమెంట్ సభ్యులుగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఉండటం అందరి అదృష్టమన్నారు. పార్లమెంట్ పరిధిలో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో 100 మంది దివ్యాంగులకు ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్లు అందించడం గొప్ప విషయమన్నారు. ఎంపీ అనే పదవికి వన్నె తెచ్చిన వ్యక్తి అని, ఆయనకు భగవంతుడి ఆశీసులు మెండుగా ఉండాలన్నారు. ఒక మంచి కార్యక్రమం చేపట్టిన ఎంపీగారికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. నెల్లూరు పార్లమెంట్ పరిధిలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి ముందు, తర్వాత అని మాట్లాడుకునే స్థాయికి తెచ్చారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇన్‌ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ ఛైర్మన్ జడ్ శివప్రసాద్ మాట్లాడుతూ.. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఈ కార్యక్రమం చేపట్టడం పొలిటికల్ మైలేజీ కోసం కాదని, రాజకీయాల్లోకి రాకముందు నుంచే సేవా కార్యక్రమాలు చేస్తున్నార న్నారు. పల్లెల్లో నీటి ఎద్దడిని నివారించేందుకు వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారన్నారు. ఎంపీ అందిస్తున్న సహాయ సహకారాలను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో నేతలు కేతంరెడ్డి వినోద్‌రెడ్డి, కోడూరు కమలాకర్‌రెడ్డి, ఎల్‌సీ రమణారెడ్డి ఇతర ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు కాకాణి కేసులో కీలక ఉత్తర్వులు

*(మొదటి పేజీ తరువాయి)*

వ్యవహారాలలో అక్రమాలకు పాల్పడి కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డారనే ఆరోపణలపై పొదలకూరు పోలీసులు పెట్టిన క్రిమినల్ కేసులో గతవారం ఆయనను బెంగళూరు సమీపంలో అరెస్టు చేసి కోర్టుకు హాజరుపరిచారు. అనేకమార్లు 41ఏ సెక్షన్ కింద పోలీస్ విచారణకు హాజరు కావాలంటూ కాకాణికి పోలీసులు నోటీసు జారీ చేసినా లెక్కచేయక ముందస్తు బెయిల్‌పై విడుదల చేయాలని కోరుతూ.. ఆయన హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టులో ఆయనకు బెయిల్ లభించలేదు. సాక్షాత్తు సుప్రీంకోర్టు సైతం ఆయనకు బెయిల్ ఇవ్వక నిరాకరించింది. అయినప్పటికీ పోలీసుల ముందు హాజరుకాకుండా తప్పించుకు తిరుగుతున్న కాకాణిని ఎట్టకేలకు పోలీసులు అరెస్టు చేసి వెంకటగిరి కోర్టులో హాజరుపరిచారు. అయితే ఈ కేసులో తనకు బెయిల్ మంజూరు చేయాలంటూ గోవర్ధన్ రెడ్డి చేసుకున్న అభ్యర్థనపై మంగళవారం ఎస్సీ, ఎస్టీ కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి ఇరుపక్షాల వాదనలు విని ఉత్తర్వులను గురువారం నాటికి రిజర్వ్ చేశారు. ఈ బెయిల్ పిటిషన్‌పై గురువారం ఉత్తర్వులు వెలువడనున్నాయి. బెయిల్ ఇవ్వడమా.. లేక షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేయడమా.. లేక వాయిదా వేయడమా.. అనే వివరాలు గురువారం మధ్యాహ్నానికి తెలియనున్నాయి. ఇదిలా ఉండగా కాకాణి గోవర్ధన్ రెడ్డిని తమకు విచారణ నిమిత్తం అప్పగించాల్సిందిగా న్యాయమూర్తిని అభ్యర్థిస్తూ పోలీసులు వేసిన పిటిషన్‌పై కూడా విచారణ జరిగింది. ఈ పిటిషన్‌పై కూడా గురు వారమే ఉత్తర్వులు వెలువడనున్నాయి. దర్యాప్తులో భాగంగా కాకాణిని పోలీసులకు విచారణ నిమిత్తం అప్పగిస్తే కేసుకు సంబంధించిన అనేక కీలక వివరాలు బయటపడతాయని పోలీసులు భావిస్తున్నట్లుగా తెలుస్తోంది. మొత్తం మీద బెయిల్‌పై బయటపడడమా.. లేక బెయిల్ పిటిషన్ డిస్మిస్ అయ్యి పోలీసుల కస్టడీకి కాకాణిని అప్పగించడమా.. అనేది గురువారం మధ్యాహ్నం తెలిసే అవకాశం ఉందని పరిశీలకులు భావిస్తున్నారు.

### ఆర్థిక ఇబ్బందుల సంక్షోభంలో..

## ప్రైవేట్ నర్సింగ్ విద్యాసంస్థలు

*(మొదటి పేజీ తరువాయి)*

తీసివేశారని, కేవలం జిఎన్ఎం కోర్సుకు సంబందించి ఏడాదికి రూ 16వేలు, బిఎస్సీ నర్సింగ్ కొర్సుకు రూ18వేలు మాత్రమే చెల్లిస్తున్నారని తెలిపారు. ప్రైవేట్ నర్సింగ్ విద్యాసంస్థల నిర్వాహణలో ఎటువంటి అవకతవకలు జరగలేదని, అలాంటి ఆలోచనలకు కూడా తావు ఉండదని స్పష్టం చేశారు. ఇటీవల పలు వార్తా దినపత్రికల్లో ప్రచురితమైన కథనాలపై స్పందించిన మన రాష్ట్రంలో 307 ప్రైవేట్ నర్సింగ్ స్కూల్స్‌తోపాటు 242 నర్సింగ్ కళాశాలలు ప్రభుత్వ అనుమతులతో ప్రైవేట్ యాజమాన్యాల ఆద్వర్యంలో నడుస్తున్నా యని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ ఆదేశానుసారం ఈ ఏడాది ఫిబ్రవరి 3 నుంచి 19వరకు అన్ని విద్యా సంస్థల కు సంబందించిన అనుమతులను పరిశీలించడం జరిగిందన్నారు. పరిశీలనలో భాగంగా సొసైటీ రెన్యూవల్ లేనివి లీజు అగ్రిమెంట్, అడ్రసులు మారిన విద్యా సంస్థలను గర్తించడం జరిగిందన్నారు. అంతేగానీ ప్రభుత్వ అనుమతులు లేకుం డా ప్రైవేట్ నర్సింగ్ విద్యాసంస్థలు ఎక్కడ కూడా నిర్వహించడం లేదన్నారు. ఇందుకు గల కారణాలను ఆయన వివరిస్తూ 2.3 సంవత్సరాల కాల వ్యవధి ఇవ్వాలని అసోసియేషన్ తరుపున ప్రభుత్వాన్ని అభ్యర్థించడం జరిగిందన్నారు. తప్పుడు పత్రాలు సృష్టించి హాస్పిటల్ లీజు అనుమతులు తీసుకున్న విశాఖపట్నం జిల్లాల్లోని రెండు విద్యా సంస్థలపై ప్రభుత్వం ఇప్పటికే చర్య లు తీసు కోడవంతోపాటు ఆయా కళాశాలలకు ప్రవేశాలు నిలిపివేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ అనుమతులతో ప్రైవేట్ నర్సింగ్ విద్యాసంస్థలను నిజాయితీగా నిర్వహిస్తున్న తాము ఏ అధికారికి కూడా ముడుపులు ఇవ్వలేదని, అలాంటి ఆలోచనలకు కూడా తావులేదన్నారు. ప్రతి ఏడాది ప్రైవే ట్ నర్సింగ్ విద్యాసంస్థలలో చదివిన 30వేలపై చిలుకు నర్సింగ్ విద్యార్థినులు ఉత్తీర్ణులై స్వయం ఉపాధితో గౌరవప్రథంగా జీవిస్తున్నారని, ప్రైవేట్ నర్సింగ్ విద్యాసంస్థలలో చదివిన మరో 20వేల మందికి ప్రత్యక్షంగానూ, 10వేల మందికి పరో క్షంగా ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిం దన్నారు. 2019–20లో వచ్చిన కోవిడ్ ప్రత్యక్షం గానూ, 10వేల మందికి పరోక్షంగా ఉద్యోగ అవ కాశాలు కల్పించడం జరిగిందన్నారు. 2019–20లో వచ్చిన కోవిడ్ సమ యంలో కూడా ప్రైగీ –ఎవేట్ నర్సింగ్ విద్యా సంస్థల యాజమాన్యాలు స్వచ్ఛందంగా ముందు కొచ్చివిద్యార్థులతో కలిసి లక్షలాది మందికి సేవలందించడం జరిగిందని, ఎన్నో ప్రాణాలు కాపాడారని తెలిపారు. తమ సేవలకు ప్రభుత్వం తగిన గుర్తింపు ఇవ్వకపోగా ఇబ్బందులకు గురిచేయడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రైవేట్ నర్సింగ్ విద్యాసంస్థలకు రావాల్సిన బకాయిలు చెల్లించాలని, నర్సింగ్ విద్యను ఉన్నత ప్రమాణాలతో నిలబెట్టేందుకు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# అవినీతికి బ్రాండ్ అంబాసిడర్లుగా హౌసింగ్ అధికారులు

## ● పేదల ఇళ్లలో కేంద్ర నిధులు ఎంతైనా దోచుకోవచ్చు

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** పేదలఇల్లు నిర్మాణాలలో అవినీతి మూలంగా కేంద్ర నిధులు దుర్వినియోగంపై కేంద్ర సంస్థల దర్యాప్తుకు బీజేపీ నేత మిడతల రమేష్ డిమాండ్ చేశారు. అవినీతికి బ్రాండ్ అంబాసిడర్లుగా హౌసింగ్ అధికారులు వ్యవహరిస్తున్న తీరును నెల్లూరు డిఆర్‌ఓ ఉదయ భాస్కర్‌కు బీజేపీ నేత మిడతల రమేష్ తన వినతి పత్రంలో వివరించారు. సిమెంట్ మాయం చేసి సస్పెన్షన్కు గురైన అధికారీపై దర్యాప్తు జరగకుండానే ఎలా విధులలోకి తీసుకున్నారు. సంగం మండలంలో సిమెంట్ కుంభకోణాన్ని ఎదుర్కొంటున్న వ్యక్తి సీతారాంపురం మండలంలో మరో మారు సిమెంటు మాయం చేశారు. హౌసింగ్ అధికారులంటేనే అవినీతికి ప్రతిరూపంలా ఉంది. నెల్లూరు జిల్లాలో అవినీతిపై విజిలెన్స్ దర్యాప్తు ఇప్పటివరకు పూర్తి కాలేదు. విజిలెన్స్ దర్యాప్తు జరగకుండా రహస్య శక్తులు అడ్డుకుంటున్నాయి. హౌసింగ్ కార్పొరేషన్ హెడ్ ఆఫీస్‌లో నెల్లూరు అవినీతిపై నివేదిక కోరితే ఆ అధికారుల ఆదేశాలను పట్టించుకునే వారు లేరు. అవినీతిపై విజిలెన్స్ దర్యాప్తు పెండింగ్లో ఉన్న అధికారులకు నచ్చిన కాంట్రాక్టర్లకు మాత్రం నిధులు విడుదలకు రంగం సిద్ధం



చేసుకుంటున్నారు. ఒక్క కాంట్రాక్టర్ ను మినహాయించి ఎవరికైనా నిధులు విడుదల చేయిస్తాం అంటున్నారు. కేంద్ర నిధులను ఎక్కువగా దోచుకున్న అధికారులకు పెద్ద స్థాయిలో అండదండలు దొరుకుతున్నాయి. ప్రభుత్వాలు మారుతున్న అధికారులలో మార్పు రాలేదు. కేంద్ర నిధుల దుర్వినియోగంపై కేంద్ర సంస్థల దర్యాప్తు అధికారుల దృష్టికి హౌసింగ్ అవినీతిని తీసుకువెళ్లాలని డిఆర్‌ఓ రమేష్ విజ్ఞప్తి చేశారు.

# విజబుల్ పోలీసింగ్ నిర్వహిస్తున్న నెల్లూరు పోలీసులు



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** ప్రజలకు భద్రత, భరోసా కల్పిస్తూ నేరపూరిత కార్యక్రమాలు జరగకుండా కట్టడి చేసేందుకే జిల్లాలో పక్కాగా విజబుల్ పోలీసింగ్ అమలు చేస్తున్నామని జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ బుధవారం తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి రోజూ ముమ్మరంగా విజబుల్ పోలీసింగ్ నిర్వహిస్తూ వాహనాల తనిఖీ, డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్‌పై జిల్లా పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచుతున్నారని అన్నారు.రాత్రి పూట ప్రజల భద్రత, రక్షణకు జిల్లా వ్యాప్తంగా, శివారు ప్రాంతాల్లోనూ ముమ్మరంగా పెట్రోలింగ్, నిర్వహించాలని, రాత్రి పూట అక్రమ రవాణా అరికట్టుట కొరకు వాహనాలు తనిఖీ ముమ్మరం చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. అనుమానిత వ్యక్తులను ప్రశ్నించి వారి యొక్క వేలిముద్రలు సేకరించాలని, గస్తీ సమయంలో తాళాలు వేసిన ఇళ్ళు, రైల్వే స్టేషన్, బస్టాండ్‌లు, ఆలయాలు, బ్యాంక్లు, ఏటీఎంలు, అన్ని ముఖ్యమైన కూడళ్ళలో, నిర్మానుష్యమైన ప్రదేశాలలో గస్తీ నిర్వహిస్తూ, గత నేర చరిత్ర గలిగిన పాత నేరస్తులు, రౌడీలు, సస్పెక్ట్‌లపై నిఘా ఉంచాలని తెలిపారు. అదేవిధంగా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, ఎవరికైనా అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే డయల్ 112 లేదా ఈగల్ సెల్ టోల్ ఫ్రీ నంబర్ 1972కి తెలపాలని ఆయన జిల్లా ప్రజలను కోరారు.

# రామలింగాపురం రేషన్ షాపులో ప్రధానిమోదీకి జేజేలు

## ఉచిత బియ్యం పథకంపై ప్రజలు ప్రశంసలు

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** పేదల ఆకలి తీర్చడంలో ప్రధాని మోదీ నాయకత్వంలో ప్రారంభించిన ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన (పీఎంజీకేఏవై) పథకం లబ్ధిదారుల ముఖాల్లో చిరునవ్వులు నింపింది. బుధవారం రామలింగాపురం రెండవ వీధిలోని రేషన్ షాపును బీజేపీ నేతలు సందర్శించారు. ఈ సందర్భంగా, అక్కడ ఉన్న లబ్ధిదారులకు పథకం విశిష్టతల్ని వివరించారు. ఒక లబ్ధిదారు భావోద్వేగంగా మాట్లాడుతూ.. మోదీ లేకపోతే మేము ఎలా బతకేదో తెలియదు. ఆకలితో ఉండే మనల్ని ఆయన దేవుడిలా ఆదుకున్నారు," అన్నారు. మరొకరయితే.. 'ఉచిత బియ్యం వల్ల మాకు నెలవారీ ఖర్చులో చాలా తేడా కనిపిస్తోంది. మోదీకి ధన్యవాదాలు' అని పేర్కొన్నారు. బీజేపీ నేతలు మాట్లాడుతూ.. పీఎంజీకేఏవై పథకం కేవలం ఆహారం సరఫరా కోసం మాత్రమే కాక, దేశ పౌరుల పట్ల ఉన్న మోదీ ప్రేమ, బాధ్యతాబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. పథకం ద్వారా సామాజిక న్యాయం, ఆహార భద్రత, పేదల సంక్షేమం ఎంతగానో మెరుగవుతోందని వివరించారు. ఈ సందర్భంగా రామలింగాపురం ప్రాంతంలోని లబ్ధిదారులు భారత ప్రధాని నరేంద్ర మోదీకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ పథకం ద్వారా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ,



కోవిడ్-19 సమయంలో ఏర్పడిన సంక్షోభంలో పేదల్ని ఆకలి నుంచి రక్షిస్తూ, ఉచితంగా బియ్యం అందించేలా దేశవ్యాప్తంగా గొప్ప సంక్షేమ చర్య చేపట్టారు. కోట్లాది మంది పౌరుల జీవితాల్లో భరోసాన నింపిందనీ బీజేపీ నేతలు అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి, జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్ కుమార్, మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గంటా విజయశ్రీ, బీజేఎంఎం గౌరవ అధ్యక్షులు సుబ్బారావు, మండల ఉపాధ్యక్షులు అవినాష్ నాయుడు, చలువాది కిరణ్ కుమార్, సునీతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయాధికారుల సూచన మేరకే ఎరువులు వాడాలి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** రైతులు వ్యవసాయ అధికారుల సూచన మేరకు తమ పంట పొలాలకు ఎరువులు, పురుగుమందులు వాడాలని నెల్లూరు వరి ప్రధాన పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త వినీత పేర్కొన్నారు. బుధవారం మండలంలోని కృష్ణంపల్లి రైతుసేవా కేంద్రంలో కృషివిజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. భూసార పరీక్షలు, కొత్త రకం వం గడాలు, ఎరువుల యాజమాన్యం. పచ్చిరొట్ట విత్త నాల ఉపయోగాలపై అవగాహన కల్పించారు. వివిధ పంటల్లో వచ్చే కలుపు నివారణ చర్యలను సూచించారు. అలాగే మత్స్య పెంపకంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి ఆంజనేయులు నాయక్ సిబ్బంది పాల్గొన్నారు.



## మిద్ది నాగభూషణంకు నివాళి..




**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** వెంకటాచలం మండలంలోని కంటేపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కార్యకర్త మిద్ది నాగభూషణం అనారోగ్యంతో మృతిచెందారు. ఈ నేపథ్యంలో వారి నివాసానికి వెళ్లిన సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారు, నాగభూషణం పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి మద్దతుగా, అంత్యక్రియల ఖర్చుల నిమిత్తంగా రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ.. పార్టీకి ఆయన చేసిన సేవలు మరువలేనివని, ఆయన కుటుంబానికి అండగా నిలవనున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొని మిద్ది నాగభూషణం సేవలను స్మరించుకున్నారు.

## జీతాల కోసం కమిషనర్‌కు వినతి

**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నగర పాలక సంస్థ కార్యాలయంలో పనిచేస్తున్న 60 మంది ఆప్కాస్ ఉద్యోగులు తమకు జీతాలు ఇంకా ఇవ్వలేదని నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్‌కు బుధవారం ఫిర్యాదు చేశారు. తాము విధులు నిర్వహిస్తున్నప్పటికీ జీతాలు ఇవ్వలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పని చేయని కొందరు ఆప్కాస్ ఉద్యోగులకు మాత్రం జీతాలు పడినట్లు వారు కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. కొన్ని విభాగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు సంబంధించి వారికి సంబంధించిన అధికారులు వారు బాగా పనిచేస్తున్న జీతాలు ఈ నెలకు సంబంధించి వేయలేదని కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. దీంతో కమిషనర్ పరిశీలించి న్యాయం చేయడం జరుగుతుందని వారికి హామీ ఇచ్చారు.

## గ్రంథాలయ వేసవి విజ్ఞాన శిబిరాలు ముగింపు



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్.పేట శాఖా గ్రంథాలయం ఆధ్వర్యంలో ఏప్రిల్ 28, తేదీ నుండి జూన్ 4 వరకు జరిగిన వేసవి విజ్ఞాన శిబిరాలు ముగిశాయని లైబ్రేరియన్ ఓ.శ్రీనివాసరాజు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు ఈ వేసవి సెలవుల్లో గ్రంథాలయంలోని వివిధ రకాల విజ్ఞానంతో పాటు వినోదాత్మకమైన పుస్తకాలను పరిచయం చేసి తద్వారా వారిలో పుస్తక పఠనాభిలాషను పెంపొందించడం జరిగిందని తెలిపారు. ఈ శిబిరాల్లో పిల్లల్లో సృజనాత్మకతను వెలికి తీసే విధంగా వారికి పేపర్ క్రాఫ్ట్, డ్రాయింగ్, స్టోరీ టెల్లింగ్ తదితర కార్యక్రమాలను కూడా నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పుస్తకాలను బహుమతులుగా అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు సహకరించిన నాణేల సేకరణ కర్త ఎండి వాయిజ్, విద్యార్థుల తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, లైబ్రేరియన్ ఓంకారం శ్రీనివాసరాజు ధన్యవాదాలు తెలియజేశారు.

## డీసీపల్లిలో కూటమి సంబరాలు

**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అదేశాల మేరకు మర్రిపాడు మండలం డీసీపల్లిలో బుధవారం జనసేన నాయకులు పసుపులేటి హాజరత్తయ్య అధ్వర్యంలో భారీగా భానసంచాలు పేల్చి స్వీట్స్ పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం విజయం సాధించి ఏడాది అయినా సందర్భంగా ఈ సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు దామా సుబ్బారావు, రాచాల పెంచలయ్య, గోపిరెడ్డి వెంగళరెడ్డి, చిలకా వెంకటరెడ్డి, సద్దా రమేష్‌రెడ్డి, పెంచలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# రూరల్ నియోజకవర్గం.. వైసీపీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో ఒక్క హామీ కూడా నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసి సంబరాలు చేసుకుంటుందని వైయస్ఆర్ సీపీ రూరల్ సమన్వయకర్త ఆనం విజయకుమార్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం వెన్నుపోటు దినం కార్యక్రమంలో బాగంగా నగరంలోని రైల్వే ఫీడర్స్ రోడ్డులోని వెటర్నరీ హాస్పిటల్ నుంచి ఆర్‌డీఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్‌డీఓ కార్యాలయంలోని అధికారికి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆనం విజయకుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. ఏడాది కాలంలో ఒక్కహామీ కూడా నెరవేర్చకుండా కూటమి ప్రభుత్వం సంబరాలు చేసుకుంటుందని మండిపడ్డారు. అలాగే వాలంటీర్‌లకు రూ.5వేలును రూ.10వేలు చేస్తామని వారిని నిర్ధాక్ష్యణ్యంగా తొలగించారన్నారు. అదేవిధంగా మహిళలకు ఉచిత బస్సు కల్పిస్తామని ఆ ఊసే లేకుండా ప్రభుత్వం మిన్నకుండిపోయిందని తెలిపారు. ఇంటి వద్దకే వెళ్తున్న రేషన్ వాహనాలను నిలిపివేసి, నడిచివెళ్ళి రేషన్ సరుకులు తెచ్చుకోవాలని చెప్పడం దారుణమన్నారు. అలాగే విధ్యార్ధులకు రూ.15వేలు, మహిళలకు రూ.18వేలు ఇస్తామని, ప్రతి నెలా మహిళలకు రూ.15వందలు అకౌంట్‌లలో వేస్తామని భూటకపు హామీలు కురిపించి ప్రజలను చంద్రబాబు మరోసారి మోసం చేశారని మండిపడ్డారు. రాష్ట్రంలో నిరుద్యోగులకు 20లక్షలు ఉద్యోగాలు కల్పిస్తామన్న మాటలు నీటిమూటలుగా మిగిలిపోయాయని ఎద్దేవాచేశారు. ముఖ్యమంత్రి కుమారుడు లోకేష్ రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని నడిపిస్తున్నారని తెలిపారు. అలాగే దేశంలో ఎక్కువ శాతం ఏపీలో మహిళలపై అరాచకాలు జరిగాయన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్ధలో ఉన్నామని మరిచి కక్షసాధింపులు, రాజకీయ కక్షలకు తెగబడుతున్నారన్నారు. రాష్ట్రంలో రాకీయ కక్షసాధింపు, రాజకీయ హత్యల కారణంగా 390 మంది మృతి చెందారని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్‌మోహన్‌రెడ్డికి ఇచ్చిన హామీలు కంటే చంద్రబాబునాయుడు ఎక్కువ హామీలు ఇవ్వడంతో చేస్తారనే ఆశతో ప్రజలు మోసపడ్డారన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు, రూరల్ నియోజకవర్గ అనుబంధ సంఘాల అధ్యక్షులు, డివిజన్ ఇన్చార్జులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వెన్నెలకంటి రాఘవయ్యకి మేయర్ ఘననివాళి



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** గిరిజనులు అభ్యునతి కోసం నిరంతరం శ్రమించిన మహనీయులు, స్వతంత్ర సమరయోధులు వెన్నెలకంటి రాఘవయ్య జయంతి సందర్భంగా సుబేదార్ పేటలో ఉన్నటువంటి రాఘవయ్య భవన్ నందు గల ఆయన విగ్రహానికి మేయర్ స్రవంతిజయవర్ధన్ పూలమాల వేసి బుధవారం నివాళి అర్పించటం జరిగింది. ఈ కార్యక్రమంలో మేయర్ మాట్లాడుతూ.. గిరిజన జాతులు అన్నిటిని సంఘటితం చేసి వారిలో చైతన్యం తీసుకొని వచ్చి వారి హక్కుల కోసం పోరాడిన మహనీయులు రాఘవయ్య గిరిజనులను మైదాన ప్రాంతాల వారి దోపిడీ నుంచి రక్షించడానికి కృషి చేయడం, క్రిమినల్ ట్రైబ్స్ చట్టం 1952లో రద్దు చేసేంత వరకు అలుపెరగని పోరాటం చేసినటువంటి మహనీయులు వెన్నెలకంటి రాఘవయ్య వారి ఆలోచనలు, ఆశయాలు స్ఫూర్తిగా ముందుకు సాగుతామని తెలియజేశారు. వెన్నెలకంటి రాఘవయ్య జయంతి సందర్భంగా గిరిజన యువతని ప్రోత్సహిస్తు వారిలో పోటీతత్వాన్ని క్రీడలపట్ల అవగాహన కల్పించాలి అనే ఉద్దేశంతో గిరిపుత్ర ఫౌండేషన్ వారి అద్వర్యంలో నిర్వహిస్తున్న టీ20 క్రికెట్ పోటీల పోస్టర్ ని మేయర్ స్రవంతి జయవర్ధన్ ఆవిష్కరించారు. ఈ అవకాశాన్ని గిరిజన యువత సద్వినియోగం చేసుకోవాలని మేయర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర రాష్ట్ర ఆదిమజాతి సేవక్ సంఘ ట్రస్ట్ బోర్డు నిర్వాహకులు శేషయ్య, సెక్రటరీ భాను, మేనేజింగ్ ట్రస్టీ పొట్లూరి లక్ష్మీప్రసాద్, చేవూరి శ్రీనివాసులు, పొట్లూరి ప్రభాకర్, కత్తి శ్రేష్ఠ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ 'వెన్నుపోటు' కార్యక్రమానికి హాజరైన ప్రజానీకం




**కావలి, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర రాజకీయాల్లో రోజురోజుకీ పెను మార్పులు సంభవిస్తుండడం విశేషం 2024 సాధారణ ఎన్నికల్లో ఎన్డీఏ ప్రభుత్వం అత్యధిక మెజార్టీతో గెలిచి పరిపాలన సాగిస్తూ, ఈరోజుకి సంవత్సరం రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎన్డీఏ ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలు ప్రజలను మోసం చేసి అబద్దాలతో గద్దెనెక్కారని, ఈదినం వెన్నుపోటు దినంగా భావించి రాష్ట్ర వైసిపి అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలు మేరకు రాష్ట్రం మొత్తం వైసీపీ ప్రభుత్వం వెన్నుపోటు దినంగా భావించి ప్రతి జిల్లాలో నియోజకవర్గాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. అదే ప్రకారం బుధవారం కావలి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ భారీ ర్యాలీని నిర్వహించారు. మొదటగా కావలి స్థానిక మండల రెవెన్యూ కార్యాలయం దగ్గర ఉన్న దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలను వంచించి అబద్దాలతో మోసపూరితమైన వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చినారని అధికారంలోకి వచ్చిన తర్వాత సూపర్ సిక్స్ పథకాలు అని చెప్పి అమలు చేయలేదని వారు తెలిపారు. ప్రజలకు అండగా ఉంటామని ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలు, సూపర్ సిక్స్ పథకాలు అమలు ఎంతవరకు కూడా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి నియోజకవర్గం వైసీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## వెన్నుపోటు దినం కార్యక్రమానికి వైసీపీ నాయకులు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు సర్వేపల్లి నియోజకవర్గం వెంకటాచలం కేంద్రంగా జరిగిన వెన్నుపోటు దినం కార్యక్రమానికి ముత్తుకూరు మండలం నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బుధవారం వెళ్లారు. అన్ని గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో అక్కడ చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొని సంఘీభావం తెలిపారు. వైకాపా జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. ఆ పార్టీకి సంబంధించిన సర్పంచులు ఎంపీటీసీలు తరలి వెళ్లారు.

# కావలి రెడ్‌క్రాస్‌లో రక్తదాన శిబిరం




**కావలి, మేజర్‌న్యూస్ :** తలసేమియా బాధిత చిన్నారుల ప్రాణాలను కాపాడేందుకు యువత స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని కావలి తహసీల్దార్ శ్రావణ్ కుమార్ బుధవారం పిలుపునిచ్చారు. కావలి రెడ్‌క్రాస్ పాలకమండలి సభ్యులు బెజవాడ ప్రసన్నకుమార్, ఆద్వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని తహసీల్దార్ శ్రావణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తలసేమియా అనేది పుట్టుకతో వచ్చే జన్యుపరమైన వ్యాధి అని, ఈ వ్యాధి ఉన్నవారు జీవితాంతం రెండు నుండి నాలుగు వారాల వ్యవధిలో రక్తం ఎక్కించుకోవాలని అన్నారు. రెడ్‌క్రాస్ సంస్థ వారికి ఉచితంగా రక్తం ఎక్కించడంతో పాటు, మందులు, పౌష్టికాహారం ఉచితంగా అందిస్తుందని అన్నారు. కావలి లాంటి చిన్న పట్టణంలో రెడ్‌క్రాస్ తలసేమియా ఆసుపత్రిని ఏర్పాటుచేయడం ప్రశంసనీయమని ఆయన పేర్కొన్నారు. అనంతరం తలసేమియా డే కేర్ సెంటర్‌లో చికిత్స పొందుతున్న తలసేమియా బాధిత చిన్నారులకు, మందులు, పౌష్టిక ఆహారం అందించారు. ఈ మాసపు పౌష్టిక ఆహారం, మందుల దాత తానికొండ శ్రీనివాసరావును తహసీల్దార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కావలి రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ కె.హరినారప రెడ్డి, తలసేమియా కేంద్రం వైద్యులు డాక్టర్ పామూరు శ్రీధర్, డాక్టర్ రమ్య, రక్తకేంద్రం వైద్యాధికారి డాక్టర్ టి.కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా రక్తదానం



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అలాగే వైఎస్ఆర్సిపి ఇన్చార్జి రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి జన్మదిన నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. అల్లూరులో అనాధాశ్రమంలో ఉన్న విద్యార్థిని విద్యార్థులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం తన స్వగృహంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన అభిమానులు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని రక్తదానాన్ని నిర్వహించారు అనంతరం మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి మాట్లాడుతూ.. కార్యకర్తలకు ఎప్పుడు నియోజకవర్గంలో అండగా ఉంటానని నా జన్మదినం సందర్భంగా నాకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## సమస్యలు పరిష్కరించకుంటే..

# పోరాటాలను ఉధృతం చేస్తాం

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఆర్టీసీ కార్మికుల న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం త్వరితగతిన పరిష్కరించకుంటే పోరాటాలను ఉధృతం చేస్తామని నేషనల్ మజూర్ యూనియన్ అసోసియేషన్ జోనల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి షేక్ సలాం, డిపో అధ్యక్షుడు సీహెచ్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. జిల్లా కమిటీ పిలుపు మేరకు బుధవారం తెల్లవార జామున స్థానిక డిపో ఎదుట ఎర్రబ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిపో, గ్యారేజీలో కార్మికుల పట్ల పక్షపాతి వైఖరిని విడనాడాలన్నారు. పని వత్తిడిపై విచారణ చేపట్టాలన్నారు. కార్మికులు పెట్టుకునే సిక్ లీవ్లకు జీతాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివక మార్, శంకర్, కుమార్, కాంతమ్మ, అల్లూరురాజు, శ్రీను, ఏడుకొండలు సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# రహదారుల పనుల పునరుద్ధరణకు చర్యలు..

- నాబార్డు కింద రూ 16.34 కోట్లు నిధులు విడుదల
- రూ. 400 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు
- రూ.13 కోట్లతో తాత్కాలిక మరమ్మత్తు పనులు పూర్తి
- రోడ్డు భద్రత నియమాలు పాటిస్తేనే సురక్షిత ప్రయాణం
- రహదారులు.. భవనాలశాఖ పర్యవేక్షక ఇంజనీరు గంగాధరం



**నెల్లూరు/వేదాయపాళెం, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లాలో దెబ్బతిన్న రహదారులు (రోడు) పునరుద్ధరణకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నట్లు రహదారులు.. భవనాలశాఖ (ఆర్అండ్ బీ) పర్యవేక్షక ఇంజనీరు ఎం.గంగాధరం తెలిపారు. స్థానిక కొండాయపాళెం సర్కిల్ సవిపంలో ఉన్న ఆర్ అండ్ బీ వలయంలో బుధవారం ఆయన **మేజర్‌న్యూస్‌**తో మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా 700 కిలో మీటర్లలో రోడ్లకు గంటలు పూడ్చడం. మార్జిన్లు సరిచేయడం వంటి తాత్కాలిక మరమ్మత్తు పనులు రూ.13కోట్లతో పూర్తి చేయడం జరిగిందన్నారు. ఇదే క్రమంలో పూర్తిగా దెబ్బతిన్న రోడ్ల పునర్నిర్మాణానికి నాబార్డు కింద రూ.16.34 కోట్లు నిధులు ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. జిల్లాలోని రహదారులు.. భవనాలశాఖ డివిజన్ల వారిగా దెబ్బతిన్న రోడ్లను సమగ్ర పరిశీలనతో మరో రూ.400కోట్ల అంచనాలతో ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపడం జరిగిందన్నారు. ప్రభుత్వం నుంచి నిధులు కేటాయింపుతో అనుమతులు వచ్చిన వెంటనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తామన్నారు. అవగాహన లోపం, మితిమీరిన వేగంతో వాహనాలు నడుపుతున్నందు వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగేందుకు కారణమవుతున్నట్లు ఆయన అభిప్రాయపడ్డారు. ప్రధానంగా పలుప్రాంతాల్లో రోడ్డు మార్గాల్లో ఉన్న గ్రామీణ ప్రాంతాల ప్రజలు అవగాహన లె కుండా, కనీస కొలతలు పాటించకుండా రోడ్డుకు అడ్డంగా ఎత్తు పెంచి ఏర్పాటు చేస్తున్న స్పీడ్ బ్రేకర్లు రూపంలో పొంచి ఉన్న ప్రమాదాలకు దారితీస్తుండటంతో అనేక మంది వాహనదారులు. పాదచారులు మృత్యువాత పడుతున్నారని, మరికొందరు అదృష్టవశాత్తు గండం నుంచి తప్పించుకొని బ్రతికి బయటపడుతున్నప్పటికీ శారీరక వైకల్యంతో బాధపడుతున్న సంఘటనలు ఉన్నాయన్నారు. కొందరు వాహనదారులకు డ్రైవింగ్‌లో అనుభవం ఉన్నప్పటికీ చిన్నపాటి ఏమరపాటుతో ప్రమాదాల బారినపడుతూ విలువైన ప్రాణాలు కోల్పోతుండటం బాధాకరమన్నారు. డ్రైవింగ్‌లో సీనియారిటీ.. స్టీరింగ్‌పై పట్టు ఉంటే సరిపోదని, రహదారి భద్రత నియమాలు పాటిస్తేనే సురక్షిత ప్రయాణంతో గమ్యం చేరుకోవచ్చున్నారు.

# రాష్ట్రానికి పట్టిన పీడ విరగడై ఏడాది



- వెన్నుపోటు దినోత్సవం కాదు.. గొడ్డలి పోటు దినోత్సవం అని పెట్టుకోండి
- తల్లిని చెల్లిని పార్టీ నుంచి వెలి వేసిన మీరా.. వెన్నుపోటు గురించి మాట్లాడేది

**జలదంకి, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పాటై బుధవారానికి ఏడాది కాలం అయిందని ఉదయగిరి నియోజకవర్గ జనసేన నాయకులు నిమ్మలపల్లి రామ చైతన్య అన్నారు. వైసిపి ఓర్వలేక ఏడాది కాలాన్ని కూటమి పాలనను పురస్కరించుకొని వెన్నుపోటు దినోత్సవం జరుపుకుంటున్నారని, గొడ్డలి పోటు దినోత్సవం అని పెట్టుకుంటే బాగుండేదని వైసీపీ తీరును విమర్శించారు. వైసీపీ నాయకులు వెన్నుపోటు గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. తల్లిని చెల్లిని పార్టీ నుంచి వెలివేసిన మీరా వెన్నుపోటు గురించి మాట్లాడేదంటూ రాష్ట్రంలో కూటమి పాలనలో ప్రజలంతా ఆనందోత్సాహాల మధ్య పండుగ వాతావరణంలో కూటమి నేతలను దీవిస్తూ పండుగ చేసుకుంటూ ఉంటే, వైసీపీ నేతలు వెన్నుపోటు అంటూ రోడ్లెక్కడం హాస్యాస్పదంగా కేవలం వైసీపీ పార్టీ ఉనికి కోసమే ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. ఉదయగిరి నియోజకవర్గ జనసేన పీఓసీ నాయకులు కొట్టే వెంకటేశ్వర్లు సూచనలతో జలదంకి మండలంలో జనసేన నాయకులు తోట మురళి, రామచైతన్య తదితరులు వీర మహిళలతో కలిసి పలు గ్రామాలలో పర్యటించారు. గ్రామాలలోని జనసేన నేతల, కార్యకర్తల ఇళ్ళ ముంగిట రంగవల్లులతో తమకు స్వాగతం పలకడం ఎంతో సంతోషం కలిగించిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌ల ఆధ్వర్యంలో రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి పథంలో ముందుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎక్కడికెళ్లినా ప్రజలు రాష్ట్రానికి పట్టిన పీడ విరగడై ఏడాది కాలం జరిగిందంటూ తమకు స్వాగతం పలకడం ఎంతో సంతోషంగా ఉందని జనసేన నేతలు పేర్కొన్నారు. కేశవరం పంచాయతీలో జనసేన ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పాలంకి రాఘ య్య, వెంకటేశ్వర్లు, బాలాజీ, వీర మహిళలు పద్మ,ఆశా జ్యోతి, జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు రఘు తదితరులు పాల్గొన్నారు.

# మోసం చేయడం, అబద్ధాలు చెప్పడం చంద్రబాబుకు అలవాటే



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ప్రజలను మోసం చేయడం, అబద్ధాలు చెప్పడం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి అలవాటేనని ఉదయగిరి నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జ్ మేకపాటి రాజ గోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. వెన్నుపోటు దినం కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక వైఎస్ఆర్ సర్కిల్లోందు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్లేకార్డులు చేతపట్టి నినాదాలు చేస్తూ ఆనకట్ట, పంచాయతీ బస్టాండ్ మీదుగా తహసీల్దారు కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ.. పిల్లనిచ్చిన మామనే వెన్నుపోటు పొడిచి గద్దెనెక్కిన చంద్రబాబుకు ప్రజలను మోసం చేయడం పెద్ద విషయమేమికాదన్నారు. అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయినా సూపర్ సిక్స్. మరో 143 హామీలను గాలికొదిలేశారన్నారు. ఇచ్చిన హామీలను పకడ్బందీగా అమలు చేసి అభివృద్ధి, సంక్షేమం రెండుకళ్లుగా భావించి పాలన సాగించిన జగన్మోహన్‌రెడ్డికి ద్రోహం చేశామని ప్రజలు బాధపడుతున్నారన్నారు.ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కూటమి ప్రభుత్వం ఇంటికెళ్లడం తథ్యమన్నారు. మాజీ మం త్రులు, ఎమ్మెల్యేలు, నాయకులపై అక్రమ కేసులు బనాయించి జైళ్లకు పంపి హింసించడం దారుణమన్నారు. కేసులకు వైసీపీ నాయకులు భయపడేవారు కాదన్నారు. ప్రజలన్నీ గమనిస్తున్నారని, తగిన సమయంలో బుద్ధి చెబ తారని హితవు పలికారు. అనంతరం డిప్యూటీ తహసీల్దారు షాజియాకు వినతిపత్రరం అందజేశారు. ఈ కార్యక్రవ ంలో వైసీపీ నాయకులు గణపం బాలకృష్ణారెడ్డి, అలీఆహ్మద్, ఓబులరెడ్డి, మూలె వినయెడ్డి, ఎల్వీ మాలకొం డారెడ్డి, వాసుదేవరెడ్డి, రవీంద్ర, తిరుపతినాయుడు, ఎనిమిది మండలాల కన్వీనర్లు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సైకిల్‌తో సంపూర్ణ ఆరోగ్యం : మాలకొండ రెడ్డి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** సైకిల్ తొక్కడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యంగా జీవించవచ్చునని లోక్ అదాలత్ సభ్యులు ఎం.మాలకొండ రెడ్డి పేర్కొన్నారు ప్రపంచ సైకిల్ దినోత్సవం సందర్భంగా ఎం.మాలకొండ రెడ్డి మాట్లాడుతూ ప్రయాణ సాధనంగా జనజీవనంలోకి అడుగుపెట్టిన సైకిల్ ఇప్పుడు ఆరోగ్య సాధనంగా మారింది. ప్రతిరోజు సైకిల్ తొక్కడం వల్ల టైప్ వన్ టు డయాబెటిస్ బాధితుల జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని వివిధ అధ్యయనాల ద్వారా గుర్తించారని తెలిపారు. కరోనా సమయంలో కూడా ప్రతి ఒక్కరూ వ్యాయామం చేయడం యోగా చేయడం ద్వారా ఆరోగ్యం పట్ల అవగాహన పెంచుకొని సంపూర్ణ ఆరోగ్యంగా జీవించాలని కలలు కన్నారని తెలిపినారు పొల్యూషన్ లేకుండా సైకిల్ తొక్కడం ద్వారా ప్రతి ఒక్కరికి వ్యాధులకు దూరంగా ఆరోగ్యంగా జీవించవచ్చునని తెలిపారు. ఎం.మాలకొండ రెడ్డి 1975 నుండి 2025 వరకు సుమారు 50 సంవత్సరాల నుండి సైకిల్ తొక్కుతూ ఆరోగ్యంగా ప్రయాణం చేస్తున్నాడని తెలిపారు. అందువలన విద్యార్థులు యువత నేడు సైకిల్ వాహనానికి సంపూర్ణ ఆరోగ్యంగా సమాజంలో జీవించాలని కోరారు.

## తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారికి ఆర్థికసాయం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో తల్లిదండ్రులను కోల్పోయిన ఓ చిన్నారికీ నిత్యాన్నదాత, శ్రీ సాంబశివా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కంచి పరమేశ్వర రెడ్డి 12వేల రూపాయల ఆర్థిక సాయాన్ని తమ ప్రతినిధుల ద్వారా బుధవారం అందచేశారు. మున్సిపాలిటీ పరిధిలో చనిపోయిన వారి అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సహాయం చేస్తున్న తరుణంలో ఆత్మకూరు హాజరత్తయ్యా, 31 సంవత్సరాలు మరణించగా వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం చేసి పరామర్శిస్తున్న సమయంలో ఇదివరకే తల్లిని కోల్పోయి ఇప్పుడు తండ్రిని కూడా కోల్పోయిన చిన్నారిని చూసి హృదయ విదారకమైన కుటుంబ పరిస్థితిని చూసి చలించిపోయిన నిత్యాన్నదాత, శ్రీ కంచి పరమేశ్వర రెడ్డి ఆ చిన్నారి నాగ జ్యోతిని దగ్గరికి తీసుకొని ఓదార్చి నెలకు 1000 చొప్పున సంవత్సరం వరకు 12000 రూపాయలు పాప అవసరాల నిమిత్తం అందిస్తానని తెలియజేశారు. అందులో భాగంగా నిత్యాన్నదాత, శ్రీ కంచి పరమేశ్వరరెడ్డి చిన్నారి నాగజ్యోతికి ఈనెల ఆర్థిక సహాయం ట్రస్టు సభ్యుల ద్వారా అందజేసి భవిష్యత్తులో ఆ పాపకు మా ట్రస్టు అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు, ఆ కాలనీవాసులు ఇంతటి సహాయ సహకారాలు మాలాంటి నిరుపేదలకు అందించి అలాగే ఆత్మకూరు ప్రాంతంలో మీరు చేస్తున్న అనేక సేవా కార్యక్రమాలు చాలా అభినందనీయమని వారికి ధన్యవాదాలు తెలియజేసి మీరు మీ కుటుంబ సభ్యులు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.

## యోగ అనేక రుగ్మతలకు సంజీవని



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** దీర్ఘకాలిక వ్యాధులైన బిపి షుగర్ లాంటివే కాకుండాఒత్తిడి ఆందోళనకు ఏకైక పరిష్కార మార్గం ప్రతిరోజు కొంత సమయం యోగాసనాలు చేయడం సంజీవినిగా పనిచేస్తుందని మర్రిపాడు గ్రంథాలయాధికారి నారాయణరావు సూచించారు. ఈ సందర్భంగా ఆయన గ్రంథాలయాల్లో ఏప్రిల్ 28 నుండి నిర్వహిస్తున్న వేసవిజ్ఞాన తరగతుల్లో భాగంగా మర్రిపాడు శాఖ గ్రంథాలయంలో బుధవారం విద్యార్థులకు చార్టుల ద్వారా జనరల్ నాలెడ్జ్ పై అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం విద్యార్థుల చేతయోగాంధ్రలో భాగంగా కొన్ని ఆసనాలు వ్యాయామాలు చేయించడం జరిగింది.

# సీసీ రోడ్డు నిర్మించాలని కమిషనర్‌కు ప్రైవేటు డాక్టర్లు వినతి



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** గతంలో నిర్మించిన సీసీ రోడ్డు గతుకుల మయంగా మారి రవాణాకు అనుకూలంగా లేనందున నూతన సీసీ రోడ్డును నిర్మించి, ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి సహాయకులకు సౌకర్యవంతంగా ఉండేలా తీర్చిదిద్దాలని రామచంద్రారెడ్డి హాస్పిటల్ వీధి ఆసుపత్రుల వైద్య బృందం కోరారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక శంకర అగ్రహారంలోని డాక్టర్ రామచంద్రారెడ్డి ప్రజా వైద్యశాలను నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యుల బృందం, ఆసుపత్రి వీధిలోని నివాసులు, ఇతర ఆసుపత్రుల వైద్యులు కమిషనర్ ను కలుసుకొని వినతి పత్రాన్ని అందజేశారు. స్థానిక కొత్త హాలు నుంచి విజయ మహల్ గేట్ వరకు, బాబు ఐస్ క్రీమ్ నుంచి బాక్స్ టైపు బ్రిడ్జి వరకు నిర్మించిన సీసీ రోడ్లు ఎత్తుగా ఉండటంతో వర్షాకాలంలో వరద నీరు మొత్తం ఆసుపత్రి మార్గంలో చేరి మార్గంలో ప్రయాణించేవారు చాలా అసౌకర్యానికి గురవుతున్నారని తెలిపారు. అదేవిధంగా రామచంద్రారెడ్డి ఆసుపత్రికి ఉత్తరపు దిక్కున ఉన్న డ్రైనేజీ కాలువపై నిర్మించిన కల్వర్టు కింద వ్యర్థాలు చేరి మురుగు నీటి ప్రవాహానికి అడ్డంకిగా మారకుండా తగిన చర్యలను తీసుకోవాలని కమిషనర్‌ను వారు కోరారు. ఆసుపత్రుల నిర్వాహకుల విజ్ఞప్తిని పరిశీలించి తగిన చర్యలను తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. కమిషనర్‌కు వినతిపత్రం అందజేసిన వైద్య బృందంలో రామచంద్రారెడ్డి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి.రాజేశ్వరరావు, డాక్టర్ రమేష్ బాబు, డాక్టర్ హరిశ్చంద్రారెడ్డి తదితరులు ఉన్నారు.

# సుపరిపాలనకు ఏడాది పూర్తయింది



- ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సహకారంతో బుచ్చి పట్టణం అభివృద్ధి దిశగా దూసుకుపోతుంది
- సంక్షేమం అభివృద్ధి సమర్థవంతంగా చేయగల సామర్థ్యం చంద్రబాబుకే ఉంది : చైర్ పర్సన్ సుప్రజ

**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** కూటమి అధికారంలోకి వచ్చి సుపరి పాలన అందించి ఏడాది పూర్తి అయిందని బుచ్చిరెడ్డిపాళెం మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ పేర్కొన్నారు. నెల్లూరు నగరం మాగుంట లేఔట్‌లోని విపిఆర్ కార్యాలయంలో నిర్వహించిన కూటమి ప్రభుత్వ సంవత్సర కాల సంబరాలలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిలతో కలిసి ఆమె పాల్గొన్నారు. చంద్రబాబు పాలన సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కూటమి ప్రభుత్వ పాలన ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మాట్లాడుతూ.. అభివృద్ధి సంక్షేమం ప్రజలకు అందివ్వ గల సామర్థ్యం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కే ఉందన్నారు. చంద్రబాబుపాలనలో రాష్ట్రం సుభిక్షంగాఉందని ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారన్నారు. సంవత్సర కాలంలోఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సహకారంతో బుచ్చిరెడ్డిపాలెం పట్టణంలోదాదాపు మూడు కోట్ల రూపాయలు అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బుచ్చిరెడ్డిపాలెం అర్బన్, రూరల్ మండల అధ్యక్షులు గుత్తా శ్రీనివాసరావు, బెజవాడ జగదీష్‌లతోపాటు కోవూరు నియోజకవర్గానికి చెందిన అన్ని మండలాల తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### వైయస్‌ఆర్సీపీ ఆధ్వర్యంలో..

## వెన్నుపోటు దినం పేరుతో భారీ నిరసన

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** నియోజకవర్గ కేంద్రం ఉదయగిరిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) ఆధ్వర్యంలో 'వెన్నుపోటు దినం' పేరుతో భారీ నిరసన ర్యాలీ జరిగింది. ప్రజలను కూటమి ప్రభుత్వం (టీడీపీ-జనసేన) మోసం చేసిందని ఆరోపిస్తూ, వైసీపీ ఇంచార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి నేతృత్వంలో ఈ ర్యాలీ నిర్వహించారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ చేసి, బస్టాండ్ సెంటర్లో నిరసన తెలిపారు. అనంతరం తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడు తన మామ ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచినట్లే, ఇప్పుడు ప్రజలకు కూడా వెన్నుపోటు పొడిచారని, కూటమి ప్రభుత్వం దొంగ హామీలతో అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు పల్లాల కొండారెడ్డి మాట్లాడుతూ.. తెలుగుదేశం ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తానని హామీ ఇచ్చి కేవలం పింఛన్లు తప్ప మరే పథకాన్ని అమలు చేయడం లేదని ఆయన అన్నారు. అలాగే రైతులకు ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చలేదన్నారు. ఆరు పథకాలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తల్లికి వందనం ఆడబిడ్డకు 1500 ఇలాంటి పథకాలు ఏవి కూడా అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని అందుకే వెన్నుపోటు దినం శాంతియుతంగా ర్యాలీ నిర్వహించి నిరసన తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి వింజమూరు మండలం నుండి ఆయన ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో పలు వాహనాలలో తరలి వెళ్లి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. జడ్పిటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి పల్లాల ప్రసాదరెడ్డి ఎం.చిన్ని కృష్ణారెడ్డి ఎస్.వినోద్ రెడ్డి ఎం లక్ష్మీ ప్రసాద్ రెడ్డి అంకెనపల్లి నరసింహారెడ్డి, కొండపల్లి రమేష్ బండి కృష్ణారెడ్డి ఉప్పరపల్లి నరసింహారెడ్డి చెరుకూరి మస్తాన్ గురు ప్రసాద్ అంకెనపల్లి ఓబులరెడ్డి మూలి కృష్ణారెడ్డి ఆయా గ్రామాల నుండి వైసీపీ నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడులు

**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట మండలం హసనాపురం గ్రామపంచాయతీ పరిధిలోని జువ్వల గుంటపల్లి గ్రామ పొలాల్లో పేకాట స్థావరంపై ఏఎస్‌పేట ఎస్ఐ ఏ.సైదులు ఆధ్వర్యంలో బుధవారం దాడులు చేపట్టారు. జువ్వలగుంటపల్లి గ్రామ పొలాలలో పేకాట ఆడుతున్న ఆరు మంది ముద్దాయిలను పట్టుకున్నట్లు తెలిపారు. వారి దగ్గర నుంచి 1,60,890 రూపాయలు నగదును, 5 సెల్ ఫోన్స్ ఒక బైకు, సీజ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ దాడుల్లో ఏఎస్పేట ఏఎస్ఐ భాస్కర్ రెడ్డి పోలీస్ కానిస్టేబుల్స్ వెంకటేశ్వర్లు జిలాని సిబ్బంది పాల్గొన్నారు.

# కాలుష్యం.. కన్నీటి గాధ

- కాలుష్యం నియంత్రణకు చర్యలు శూన్యం
- వివిధ రకాల వ్యాధులతో గ్రామీణ ప్రాంత ప్రజలు
- పర్యావరణ పరిరక్షణ ఎక్కడ
- గ్రామాల్లో మొక్కల పెంపకం ఏది
- పరిశ్రమలకు లాభాలు.. ప్రజలకు కాలుష్యం
- నేడు ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**పరిశ్రమల కాలుష్యం కన్నీటి గాధలా ఉంది. పరిశ్రమలు స్థాపన జరిగి సంవత్సరాలు గడుస్తున్నా కాలుష్య నియంత్రణకు సరైన చర్యలు తీసుకోవడం లేదు. పర్యావరణ పరిరక్షణకు అధికారులు కృషి చేయడం లేదు. కాలుష్యం మూలంగా ప్రజలకు అనేక రకాల వ్యాధులు వ్యాపిస్తుండగా ఆర్థిక ఇబ్బందుల్లో జనం ఉంటున్నారు. ప్రతి సంవత్సరం జూన్ నెల 5వ తేదీన ఐక్యరాజ్యసమితి ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జరుగుతుంది. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు కాలుష్యాన్ని నియంత్రణ చేయలేకపోతున్నారు. జిల్లా కేంద్రంగా ఉన్నటువంటి పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు కాలుష్యం నిర్మూలన అంశంలో చేతికి పని చెప్పడం లేదు. ఇప్పటికే అన్ని గ్రామీణ ప్రాంతాలు కాలుష్యం కోరల్లో అల్లాడుతున్నాయి. ఈ నేపధ్యంలో నేడు ప్రపంచ పర్యావరణ దినోత్సవంపై మేజర్‌న్యూస్ ప్రత్యేక స్టోరీ.**

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :**




### బొగ్గు కాలుష్యంతో నిండుకుంటున్న పల్లెలు.. నివాస గృహాలు

జిల్లాలోని తీర ప్రాంతం వెంబడి ప్రభుత్వ ప్రైవేటు థర్మల్ కేంద్రాలు తోపాటు సిమెంట్ ఉత్పత్తి కర్మాగారం, పామాయిల్ ఫ్యాక్టరీలు, పెట్రోలియం ప్రాజెక్టులు ఇలా అనేక ప్రాజెక్టులు ఉన్నాయి. ప్రధానంగా థర్మల్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి సాగాలంటే బొగ్గు వినియోగం కావాలి. కృష్ణపట్నం పోర్ట్ నుండి బొగ్గు రవాణా చేస్తున్నారు. పరిశ్రమలకు ఏది దిగుమతి కావాలన్నా పోర్టు నుండి జరగాలి. థర్మల్ కేంద్రాల నుండి వస్తున్న బొగ్గు కాలుష్యం మూలంగా గ్రామాలు కాలుష్యం కోరల్లో విలవిలలాడుతున్నాయి. బొగ్గు కాలుష్యం గాలి ద్వారా నివాస గృహాల్లోకి చేరుతుంది. పరిశ్రమల ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు తినే తిండి పీల్చే గాలి అంతా కాలుష్యంగా మారిపోయింది. బట్టలు బయట ఆరేయాలంటే భయం పుడుతుంది. తెల్లని బట్ట 5 నిమిషాల్లోనే నల్లగా మారిపోతుంది. జిల్లాలో ఉన్నటువంటి పొల్యూషన్ కంట్రోల్ ఉన్నతాధికారులు లక్షల రూపాయలు జీతాలు చేసుకుంటూ పరిశ్రమల యాజమాన్యాలకు వత్తాసు పలుకుతూ కాలుష్యాన్ని నియంత్రణ చేయలేక దర్జాగా కార్యాలయంలో కూర్చుంటున్నారు. పర్యావరణ పరిరక్షణకు వినియోగించవలసిన పరికరాలు కూడా పరిశ్రమల యాజమాన్యాలు ఏర్పాటు చేసుకోవడంలో కొంత నిర్లక్ష్యం కనిపిస్తుంది. ముత్తుకూరు, చిల్లకూరు మండలాల్లో ఉన్నటువంటి పరిశ్రమల వల్ల కాలుష్యం పెరిగిపోయింది. అనేక రకాల వ్యాధులు వ్యాపిస్తున్నాయి. అక్కడక్కడ క్యాన్సర్ వ్యాధి వ్యాప్తి చెందుతూ ఉంది. ఇప్పటికే కొన్ని పరిశ్రమల యాజమాన్యాలు క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ శిబిరాలు నిర్వహించి ఉన్నాయి. ఒకవైపు బొగ్గు కాలుష్యం, మరోవైపు భూగర్భ జలాలు కలుషితం, చర్మ వ్యాధులు, ఉద్యోగాలు ఉపాధి లేకపోవడం తదితర కారణాలవల్ల ప్రజల ఆర్థిక విధానం దెబ్బతిని పోయింది. పర్యావరణ పరిరక్షణకు అధికారులు సరైన మార్గంలో విధులు నిర్వహించడం లేదు. పరిశ్రమలు మొక్కల పెంపకం కూడా నిర్దేశించిన లెక్కల ప్రకారం చేపట్టడం లేదు. ప్రాజెక్టుకు స్వాధీనం చేసుకున్న భూమిలో 30శాతం భూమిలో గ్రీన్ బెల్ట్ ఏర్పాటు చేయాలి. కనీసం 10శాతం కూడా హరితవనం అభివృద్ధి చెందలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాలుష్యాన్ని నియంత్రణ చేయడంలో ముందంజలో ఉండి ప్రజల ప్రాణాలు కాపాడాలని గ్రామీణ ప్రజలు అంటున్నారు.



# అరాచక పాలన అంతమై ఏడాది.. సుపరిపాలనకు ఏడాది

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** అరాచక పాలన అంతమై సుపరిపాలన ప్రారంభమై సంవత్సర కాలం గడిచింది. ఈ సందర్భంగా ప్రజలు ఆనందంతో సంబరాలు జరుపుకుంటున్నారు వింజమూరు పంచాయతీ పరిధిలోని లెక్కలవారిపాలెం గ్రామంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలోకూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం గడిచిన సందర్భంగా వేడుకలు జరుపుకున్నారు. ప్రోగ్రాం కోఆర్డినేటర్ కొట్టేవెంకటేశ్వర్లు కమతం శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో అరాచకంతో జరిగిపోయిందని ప్రస్తుతం సుపరిపాలన అందిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలతో ఈ రాష్ట్రం అభివృద్ధి పరములో దూసుకుపోతుందని వారు తెలిపారు సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళుగా చేసి రాష్ట్రాన్ని దేశంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రాన్ని పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్ది యువతకు లక్షలాది ఉద్యోగా కల్పన చేసేందుకు తీవ్ర కృషి చేస్తున్నారన్నారు. వారి ఆధ్వర్యంలో రాష్ట్రానికి పరిశ్రమలు పరుగులు పెడుతున్నాయన్నారు ఇలాగే ప్రతి జిల్లాలో




పరిశ్రమలను నెలకొల్పి ఉపాధి కల్పించేందుకు నిరంతర శ్రమ చేస్తున్నారన్నారు సస్యశ్యామలం చేసేందుకు ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అనితరమైన కృషి చేస్తున్నారన్నారు. సంవత్సర కాలంలో సిసి రోడ్లు వాడవాడలో ఏర్పాటు చేశారన్నారు ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధికి సాయి శక్తుల కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జె.రాజా. విజయ్. ఇమ్రాన్. శివ. శ్రీహరి. ఇతర కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# ప్రజలకు సేవ చేయకపోతే వెనుకడిపోతాం

*(మొదటి పేజీ తరువాయి)*

ఆనందంగా ఉందన్నారు. గతేడాది ఇదే రోజు ప్రజలు రికార్డు స్థాయిలో తీర్పు ఇచ్చారని, తాను ఎంపీగా, శ్రీధర్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యామన్నారు. ప్రజలకు చేయాల్సిన మంచిపై నిరంతరం పనిచేస్తున్నామన్నారు. ప్రజలకు సేవ చేయాలని, లేదంటే రాజకీయాల్లో వెనుకబడిపోతామన్నారు. రాజకీయం కూడా ఒక పాఠశాలలాంటిదని, నిత్యం నేర్చుకోకపోతే మనుగడ కష్టమన్నారు. గత ప్రభుత్వం కూటమి నాయకులను, కార్యకర్తలను అనేక రకాలుగా ఇబ్బంది పెట్టిందని, ప్రస్తుతం ప్రజలకు కూటమి ప్రభుత్వంలో సంక్షేమ పాలన అందుతోందన్నారు. పాత, కొత్త నాయకులందరూ కలిసి పని చేస్తేనే భవిష్యత్తు ఉంటుందన్నారు. చంద్రబాబు నాయుడు గారు క్రమశిక్షణ కలిగిన వ్యక్తి అని, రాష్ట్రాన్ని తొలి స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్నారన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో దాదాపు 200 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి, ఇలా అన్ని ప్రాంతాలకు నిధులు కేటాయించి పనులు చేపడుతున్నారన్నారు. కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి.. ఇటీవల కార్యకర్తల చేతుల మీదుగా 339 పనులను ప్రారంభించడం గొప్ప విషయమన్నారు. ఇటీవల మహానాడులో మంత్రుల దగ్గరి నుంచి కార్యకర్తల వరకు ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేసి విజయవంతం చేశారన్నారు. అలాంటి పార్టీలో తాను చేరడం ఆలస్యమైందని గుర్తు చేశారు. ఇచ్చిన హామీ మేరకు అన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ప్రభుత్వం.. ఈ నెల 12 నుంచి తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణం పథకాలు అమలు అవుతాయన్నారు. రాష్ట్రంలో 1200 కోట్లు పెట్టి రహదారులపై ఉన్న గుంతలను పూడ్చారన్నారు. 2029కి గిరిధర్ రెడ్డిని ఎమ్మెల్యేగా చూస్తారన్నారు. తనను ఎంపీగా మరొకసారి ఆశీర్వదిస్తారని నమ్ముతూ.. ప్రతి ఒక్కరు ఇలాగే కష్టపడి పనిచేయాలని ఆయన ఆకాంక్షించారు. ఇక పొట్టేపాలెం కలుజు వద్ద బ్రిడ్జి నిర్మాణానికి తనవంతు ప్రయత్నాలు చేస్తున్నామని, తప్పకుండా త్వరలోనే శుభవార్త వింటారని స్పష్టం చేశారు. తమ ప్రయాణం ఇలాగే కొనసాగాలని ఆయన కోరారు.

రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తల ఆత్మీయ విందులో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఏడాది క్రితం ఇదేరోజు తాను ఎమ్మెల్యేగా, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఎంపీగా విజయదుందుభి మోగించారన్నారు. జిల్లాలో అన్ని నియోజకవర్గాల అభివృద్ధికి కష్టపడుతున్న ఎంపీ వేమిరెడ్డి.. రూరల్‌పై మరింత దృష్టి సారిస్తే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి గురుతుల బాధ్యతలను అప్పగించారన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ప్రతి ఇల్లు తమ ఇంటి లాంటిదేనని, వారందరూ తమతో ప్రయాణం చేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. రూరల్ పరిధిలో రెండు ఫ్లై ఓవర్ బ్రిడ్జిలు, బివి నగర్, కొండాయపాలెం వద్ద రైల్వే అండర్ పాసుల మంజూరు ఎంపీ సహకారంతోనే సాధ్యమయ్యాయన్నారు. రూరల్ పరిధిలో కొత్తగా చంద్రన్న పల్లె పండుగ కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామని, 6, 7, 8, 9 తేదీల్లో చేపడతామన్నారు. టీడీపీ నేత గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ.. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలాంటి వ్యక్తి జిల్లాలో పుట్టడం అదృష్టమన్నారు. వైసీపీ నాయకులు వెన్నుపోటు దినంగా ఈరోజును జరుపుకోవడం సిగ్గుచేటని, తల్లిని, చెల్లిని వెన్నుపోటు పొడవడం జగన్‌కే సాధ్యమన్నారు. కూటమి ప్రభుత్వం ఈ ఏడాది కాలంలో 70శాతం హామీలను అమలు చేసిందన్నారు. అనంతరం డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ బీజేపీ నాయకులు ఈశ్వర్‌లు మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణయ్య, టీడీపీ క్లస్టర్ ఇన్‌ఛార్జులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వెన్నెలకంటి రాఘవయ్య సేవలు చిరస్మరణీయం

- యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసీ పెంచలయ్య



**నెల్లూరు/వేదాయపాళెం, మేజర్‌న్యూస్ :** యానాదుల సంక్షేమ కోసం పద్మభూషణ్ వెన్నెలకంటి రాఘవయ్య అందించిన సేవలు చిరస్మరణీయమని ఏపీ యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసీ పెంచలయ్య కొనియాడారు. పద్మభూషణ్ వెన్నెలకంటి రాఘవయ్య 128వ జయంతిని పురస్కరించుకొని బుధవారం నగరంలోని వెన్నెలకంటి రాఘవయ్య భవన్‌లో యానాదుల సంక్షేమ సంఘం, యానాది, గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వెన్నెలకంటి రాఘవయ్య చిత్రపటానికి పూలమాలలువేసి ఆత్మీయ జోహార్లతో నివాళులర్పించారు. ఈసందర్భంగా యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసీ పెంచలయ్య మాట్లాడుతూ వెన్నెలకంటి రాఘవయ్య జయంతిని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని, నెల్లూరు నగర కార్పొరేషన్ పరిథిలో వెన్నెలకంటి రాఘవయ్య విగ్రహాన్ని ఏర్పాటు చె యాలని విజ్ఞప్తి చేశారు. చదువే గిరిజనుల జీవితాలను మార్చగలదని వెన్నెలకంటి రాఘవయ్య ఆశించారని, ఆ దిశగా గిరిజన యువత వెన్నెలకంటి రాఘవయ్య ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో యానాది. గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అద్యక్షుడు చేవూరు సుబ్బారావు, యానాదుల సంక్షేమ సంఘం జిల్లా అద్యక్షుడు మానికల మురళి, మహిళాద్యక్షురాలు చెంబేటి ఉష,నగర అధ్యక్షురాలు కల్లూరు వరలక్ష్మి, ఇండ్ల రమ్మ, మానికల నాగమణి, పోట్లూరు ప్రసాద్, మోపూరు శేషయ్య, యల్లంపల్లి శీనయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉదయగిరి బాలాజీ నగర్‌లో చోరీ

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని బాలాజీ నగర్ లో గుర్తు తెలియని వ్యక్తి చోరీకి పాల్పడిన సంఘటన మంగళవారం రాత్రి జరిగింది. పోలీసుల కదనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మద్దా రవికుమార్ ఇంట్లోకి అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తి ప్రవేశించి బోర్డులో ఉన్న రూ.12వేల రూపాయల నగదు, రెండు సవర్ల బంగారు ఆభరణాలు చోరికి గురయ్యాయి. ఉదయం ఇంట్లో చోరీ జరిగిందని గుర్తించిన రవికుమార్ బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ కే.ఇంద్రసేనారెడ్డి తెలిపారు.

# సూపర్ సిక్స్‌తో ప్రజలకు పంగనామాలు

- అబద్దాలతో అధికారం చేపట్టిన చంద్రబాబు
- బయటికి రాని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్
- జూన్ 4న ఈవీఎంల దినోత్సవంగా ప్రకటిస్తున్నాము
- కోవూరు మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి

**కోవూరు, మేజర్‌న్యూస్ :** అధికారంలోకి రావడానికి చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పేరుతో ప్రజలకు పంగనామాలు పెట్టాడని కోవూరు మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఆరోపించారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు నియోజకవర్గ కేంద్రమైన కోవూరులో బుధవారం వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత బజార్ సెంటర్ నుంచి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వరకు భారీ ర్యాలీని నిర్వహించారు. అనంతరం తహసిల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన వెంటనే సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తామని చెప్పి అబద్ధాలు పలికిన చంద్రబాబు నేడు అధికారంలోకి రాగానే వాటిని మరిచిపోయాడని తెలిపారు. ముఖ్యంగా ఉద్యోగాలు భర్తీ చేస్తామని లేని పక్షంలో ప్రతినెల 3వేల రూపాయలను నిరుద్యోగ భృతి కింద అందజేస్తామని చంద్రబాబు చెప్పినట్లు గుర్తు చేశారు. వాటిని నెరవేర్చలేదన్నారు. అలాగే చదువుకునే పిల్లలకు ప్రతి ఇంట్లో ఎంతమంది ఉంటే వందమందికి సంవత్సరానికి 15వేల రూపాయలను అందజేస్తామని చెప్పి ఇంతవరకు ఒక్క రూపాయి కూడా అందించలేదని ఆరోపించారు. ప్రతి సంవత్సరం రైతులకు 20వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేస్తామని వాటిని తుంగలో తొక్కారని విమర్శించారు. దీంతోపాటు ప్రతి సంవత్సరం మూడు సిలిండర్లు ఉచితంగా అందచేస్తామని చెప్పి ఇంకా కోటి 50 లక్షలు మందికి వాటిని అందించలేదని గుర్తు




చేశారు. ఉచిత బస్సు ప్రయాణం అని చెప్పి మహిళలను మభ్యపెట్టిన ఘనుడు చంద్రబాబు అని అన్నారు. వాలంటరీలకు వేతనం పెంచి వారిని కొనసాగిస్తామని చెప్పి ఆ వ్యవస్థను పూర్తిగా రద్దు చేసిన ఘనుడు చంద్రబాబు అని విమర్శించాడు. దీంతోపాటు ప్రతి నెల ఇంటింటికి వాహనం ద్వారా రేషన్ అందిస్తుంటే వాటిని రద్దుచేసి వృద్ధులను రేషన్ దుకాణాలు వైపు క్యూలో నిలబెట్టించిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. దీనివల్ల ఇటీవల ఒక మహిళ కూడా మృతి చెందిందని గుర్తు చేశారు. గతంలో పవన్ కళ్యాణ్ ఈ రాష్ట్రంలో 30 వేల మంది మహిళల అదృశ్యమయ్యారని ఆరోపణ చేశారని అయితే ప్రస్తుతం పవన్ కళ్యాణ్ ఉపముఖ్యమంత్రిగా ఉండాలని దీనిపై విచారణ చేయాలని ఆయన డిమాండ్ చేశారు లేనపక్షంలో ఉప ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని కోరారు. ముఖ్యంగా గతంలో ఉపాధ్యాయులు ఉద్యోగులకు జగన్మోహన్ రెడ్డికి కొద్దిగా దూరం ఏర్పడిందని అంతేకాకుండా ప్రతినెల ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలను అమలు చేసేందుకు ఉపాధ్యాయులు ఉద్యోగులకు ఒకటవ తేదీన జీతాలు అందించలేకపోయామని తెలిపారు. గతంలో ఉన్న ప్రవీణ్ ప్రకాష్ వల్ల ఉపాధ్యాయులకు ఉద్యోగులకు, జగన్మోహన్ రెడ్డికి మధ్య కొంత గ్యాప్ ఏర్పడిందని రానున్న కాలంలో ఉపాధ్యాయులు, ఉద్యోగులకు వైఎస్ఆర్సిపి అండగా ఉంటుందని తెలిపారు. రాష్ట్రంలో గంజాయి మద్యం మాఫియా జోరుగా నడుస్తుందని ప్రతి గ్రామంలో 15కు మించి బెల్ట్ షాపులు ఉంటున్నాయని గుర్తు చేశారు. దీంతోపాటు గంజాయి సేవించి హత్యలకు పాల్పడుతున్నారని ఈ విషయంలో మెగా వ్యవస్థ పూర్తిగా విఫలమైందని తెలిపారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలను చంద్రబాబు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. రానున్న ఎన్నికల్లో ప్రజలంతా వైఎస్ఆర్సిపి పక్షాన నిలబడతారని గుర్తు చేశారు. ఇక ప్రతి సంవత్సరం జూన్ 4వ తేదీన మనమంతా ఈవీఎంల దినోత్సవం గా జరుపుకుందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి వీరి చలపతిరావు, ఆయా మండలాల కన్వీనర్లు అనూప్ రెడ్డి, నవీన్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, షాహుల్, నరసింహారెడ్డి, శేషగిరి మావులూరు శ్రీనివాసులురెడ్డి, నాయకులు కౌన్సిలర్లు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# హామీలు అమలుచేయకుండా ప్రజలకు వెన్నుపోటు పొడిచిన కూటమి సర్కార్

- ప్రతిపక్షనేతలపై అక్రమకేసులు
- ఏడాదిలో 1.5లక్షల అప్పులు
- రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు
- మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమటుచేయకుండా కూటమి ప్రభుత్వం ప్రజలకు వెన్నుపోటు పొడిచిందని, ఏడాదిలోనే 1.5కోట్లు అప్పులు చేశారని, వైసిపి నేతలపై అక్రమకేసులు బనాయించి అరెస్ట్‌లు చేస్తూ రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు చేస్తున్నారని ఆత్మకూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ప్రభుత్వంపై తీవ్రంగా విమర్శలు చేశారు. బుధవారం వైసిపి రాష్ట్రపిలుపులో భాగంగా ఆత్మకూరులో వెన్నుపోటుదినం కార్యక్రమాన్ని మేకపాటి ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక మున్సిపల్ బస్టాండులోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసిన మేకపాటి విక్రమ్‌రెడ్డిఅందరికీ అబివాదం చేసిన అనంతరం ర్యాలీలో పాల్గొన్నారు. మాజీ శాసనమండలి సభ్యులు, మాజీ జిల్లాపరిషత్ చైర్మెన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి కూడా ఈర్యాలీలో పాల్గొన్నారు. బస్టాండునుండి జెఆర్‌పేట, బిఎస్ఆర్‌సెంటర్, సోమశిలరోడ్డుసెంటర్, ఎల్ఆర్‌పల్లిలమీదుగా ఆర్డీవో కార్యాలయం వరకు ఈర్యాలీని నిర్వహించారు. నియోజకవర్గవ్యాప్తంగా ఆత్మకూరు పట్టణం, ఆత్మకూరు, అనంతసాగరం, చేజర్ల, మర్రిపాడు, ఏఎస్‌పేట, సంగం మండలాలనుండి వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు అధికంగా తరలివచ్చి ఈర్యాలీలో పాల్గొన్నారు. మండుటెండనుసైతం లెక్కచేయకుండా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ వారంతా కదం త్రొక్కారు. ఆత్మకూరు పట్టణ వైసిపి అధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, వైసిపి మున్సిపల్‌విభాగం రాష్ట్ర కార్యదర్శి అల్లారెడ్డి ఆనందరెడ్డిల సారధ్యంలో వారంతా ఈర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం ఆర్డీవో కార్యాలయ పాలనాధికారి శ్రీనివాస్‌కు మేకపాటి, బొమ్మిరెడ్డి,ఇతర నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి ప్రసంగించారు. 2014లో అబద్ధపుహామీలతో గద్దెనెక్కిన చంద్రబాబునాయుడు హామీలు అమలుచేయకుండా ప్రజలను మోసగించారని, మళ్ళీ 2019లో కూడా కూటమి నేతలు ఎన్నికల సమయంలో 143హామీలిచ్చి అధికారంలోకి వచ్చారని, ఏడాదైనా అమలుచేయలేదని ఆయన విమర్శించారు. చంద్రబాబునాయుడు సంగతి తెలిసే మ్యానిఫెస్టోలో బీజేపీ భాగస్వామ్యం కాలేదని ఆయన పేర్కొన్నారు. ఎన్నికలనాటి మ్యానిఫెస్టో హామీలను అమలుచేయకుండా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజలిన్న మోసంచేసి వెన్నుపోటు పొడిచారని, ఈ విషయాన్ని ప్రజలకు గుర్తుచేసేందుకే వెన్నుపోటు కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ప్రజలపక్షాన ఈకార్యక్రమం నిర్వహించామని, ఇప్పటికైనా హామీలు అమలుచేయకుంటే పోరాటాలు ముమ్మరంగా చేపడతామని ఆయన హెచ్చరించారు. జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా అధికారంచేపట్టిన నాటినుండే ఎన్నిల సమయంలో ఇచ్చిన హామీలను 90శాతం అమలుచేశారని, ఈవిషయం అన్నివర్గాల ప్రజలకు తెలుసునని విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రచరిత్రలో ఎన్నడూలేని విధంగా 53శాతం ఓట్లతో కూటమి విజయం సాధించిందని, అయితే హామీలు అమలుచేయకుండా ఏడాదిలోనే తీవ్ర వ్యతిరేకత మూటగట్టుకుందని ఆయన తెలిపారు. ఎన్నికల సమయంలో అనేక హామీలిస్తుంటే వైసిపిహయాం అప్పులమయం అంటున్నారే ఈ హామీలను ఎలా అమలుచేస్తారని ఎవరడిగినా సంపదసృష్టిస్తానన్నారని, తీరా చూస్తే ఆ ఊసే లేదన్నారు. 20లక్షలమందికి ఉద్యోగావకాశాలు కల్పిస్తామని చెప్పి ముఖ్యమంత్రి వాలెంటీర్లు తదితర 4లక్షలమంది ఉద్యోగాలు ఊడబెరికారని, నిరుద్యోగభృతి గాలికొదిలారని, తల్లికివందనం, రైతుఏభరోసా హామీలు అమలుచేయకుండా మహిళలు, రైతులకు ఎగనామం పెట్టారని విక్రమ్‌రెడ్డి విమర్శించారు. మహిళకు ఉచితబస్సు ప్రయాణం అమలుకునోచుకోలేదన్నారు. చంద్రబాబునాయుడు లక్షన్నరకోట్ల అప్పులు చేసినా సంక్షేమహామీలను అమలుచేయలేదని, ఆ నిధులు ఏమయ్యాయో ప్రజలకు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రశ్నించేవారిపై అక్రమకేసులు పెడుతూ అరెస్ట్‌లు చేస్తున్నారని, మనజిల్లాలో తమపార్టీకి చెందిన మాజీ మంత్రి కాకాణిపై అక్రమకేసులు పెట్టి అరెస్ట్ చేశారని



విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక సాధ్మమయ్యే హామీలే ఇస్తామని, అన్నింటిని అమలుచేస్తామని విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా వైసిపి ఉపాధ్యక్షుడు డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, వైసిపి ఎస్‌సిసెల్ రాష్ట్ర కార్యదర్శి కొండా వెంకటేశ్వర్లు, ఏఎస్‌పేట, అనంతసాగరం మండలాధ్యక్షులు బోయళ్ళ పద్మజారెడ్డి, పెయ్యాల సంపూర్ణమ్మ, చేజర్ల జెడ్పిటిసి మెంబర్ పీర్లపార్ధసారధి, సంగం,మర్రిపాడు మండల మాజీ అధ్యఓఉలు గంగవరపు శ్రీనివాసులునాయుడు, కంతాబత్తిన రఘునాధరెడ్డి, కౌన్సిలర్లు కొండా స్వరూపారాణి, నోటి విజయజ్యోతి,సయ్యద్ నౌషాద్‌బేగమ్, తుమ్మల త్రివేణి, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి పులిమి రమేష్‌రెడ్డి ,జిల్లా కార్యదర్శులు చిట్టెం శ్రీనివాసులు, బి. జనార్ధన్‌రెడ్డి ఆత్మకూరు పట్టణ అధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, అంతసాగరం మండల వైసిపి అధ్యక్షుడు బిజివేముల పిచ్చిరెడ్డి, మర్రిపాడు మండల వైసిపి అధ్యక్షుడు చెన్ను వెంకటేశ్వరరెడ్డి, సంగం మండల వైసిపి అధ్యక్షుడు పులగం శంకర్‌రెడ్డి ఆత్మకూరు జెడ్పిటిసి మెంబర్, వైసిపి మహిళా విభాగం అధ్యక్షురాలు పెమ్మసాని ప్రసన్నలక్ష్మి, క్రిస్టియన్‌మైనారిటీ విభాగం అధ్యక్షుడు నందవరం ప్రతాప్, పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడు బొమ్మిరెడ్డి రవికుమార్‌రెడ్డి, ప్రచారవిభాగం అధ్యక్షుడుగా అంబటి కృష్ణారెడ్డి, ఇంటలెక్చువల్ ఫోరమ్ అధ్యక్షుడుగా అంబవరపు కోటిరెడ్డి, బూత్‌కమిటీవిభాగం అధ్యక్షుడుగా సిద్ధంరెడ్డి మోహన్‌రెడ్డి , వైసిపి నాయకులు నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, సయ్యద్ జమీర్‌బాషా, నందవరం ప్రసాద్, పర్విన్, కల్పన, సుమలత, పలువురు వైసిపి నాయకులు, కార్యర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వెన్నుపోటు దినంకి.. పోటెత్తిన జనం

- రాష్ట్ర ప్రజలను నమ్మించి.. నట్టేట ముంచిన కూటమి ప్రభుత్వం
- ఏడాదైనా ఒక్క సంక్షేమ పథకాన్ని అమలు చేయని కూటమి ప్రభుత్వం
- ప్రజలను నిలువునా వెన్నుపోటు పొడిచిన చంద్రబాబు
- ప్రభుత్వ వైఖరికి నిరసనగా రాపూరులో శాంతి యుత ర్యాలీ
- అధికారాన్ని సినిమా అనుకుంటే.. మేము సీరియల్ చూపిస్తాం
- కూటమి ప్రభుత్వంపై నేదురుమల్లి రామకుమార్ రెడ్డి ఆగ్రహం

**రాపూరు, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారం కోసం అసత్యపు హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చాక ప్రజలను నమ్మించి.. నట్టేట ముంచేసిందని వైఎస్సార్ సీపీ వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామకుమార్ రెడ్డి అన్నారు. బుధవారం రాపూరులో జరిగిన వెన్నుపోటు దినం కార్యక్రమంలో ఆయన లివైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాపకన్ను మధుసూదన్‌రెడ్డితో కలసి పాల్గొన్నారు. ముందుగా సిద్దలయ్య దేవాలయం సెంటర్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ జన సందోహం నడుమ కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తహసీల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం అక్కడ నేదురుమల్లి రామకుమార్‌రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది పూర్తయిన ఇచ్చిన హామీ ఒక్కటి కూడా నెరవేర్చకపోవడం వెన్నుపోటు కదా అని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను ఏడాదిలో 90శాతం అమలు చేస్తే కూటమి ప్రభుత్వం అసత్యపు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి వెన్నుపోటు పొడిచిందన్నారు. నీకు పదిహేను నీకు పదిహేను, నీకు పద్దెనిమిది నీకు పద్దెనిమిది అని విద్యార్థుల తల్లులను మోసం చేయడం వెన్నుపోటు కదా అని ఆయన అన్నారు. రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం, వారికి ఇస్తానన్న ఇరవై వేలు ఇవ్వకపోవడం వెన్నుపోటు కదా అన్ని అన్నారు. వాలంటీర్లకు పది వేలు ఇస్తానని వారిని తీసేయడం, ఇంటింటికి రేషన్ ఇచ్చే వాహనాలను తీసేసి ప్రజలను ఎండలోను వానలోను నిలబెట్టటం వెన్నుపోటు కదా అని ఆయన విమర్శించారు. నిరుద్యోగ భృతి ఇస్తానని నిరుద్యోగులను దగా చేసారని ఆయన ఆరోపించారు. ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా ప్రజలను




డైవర్ట్ చేసేందుకు డైవర్సన్ పాలిటిక్స్ చేస్తున్నారన్నారు. మీరు సినిమా చూపిస్తే.. రాబోయే రోజుల్లో మేము సీరియల్ చూపిస్తామన్నారు. సూపర్ సిక్స్ తో సహా 143 హామిలు ఇచ్చి తుంగలో తొక్కారన్నారు. ఎన్నికలకు ముందు హామీలు ఇవ్వడం అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలు మర్చిపోవడం చంద్రబాబు అలవాటేనన్నారు. వెన్నుపోటు దినంతో నైనా చంద్రబాబు కు ఇచ్చిన హామీలు గుర్తుకు రావాలన్నారు. ఇక పై చంద్రబాబుకు అబద్ధపు హామీలు ఇవ్వాలంటే భయపడే పరిస్థితి వస్తుందన్నారు. ఏడాదికే కూటమి ప్రభుత్వం చతికిల పడిందన్నారు.

## తహసీల్దార్ తీరు పై నేదురుమల్లి అసహానం

వెన్నుపోటు దినం సందర్భంగా తహసీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చే విషయం పై ఒక్క రోజు ముందే సమాచారం ఇచ్చామని అందుబాటులో ఉంటానని చెప్పి, వినతిపత్రం ఇచ్చేందుకు కార్యాలయానికి వస్తే ఒక్కే ఒక్క సిబ్బందిని అందుబాటులో పెట్టడం ఏమిటన్నారు. తహసీల్దార్ కార్యాలయంలోకి కూడా మా కార్యకర్తలు అనుమతిచకపోవడం ఆయన అసహనం వ్యక్తం చేశారు. పచ్చ చొక్కాలు వేసుకుంటే లోపలకి అనుమతిస్తారా అని ఆయన ఎద్దవా చేశారు. ఈ కార్యక్రమంలో రాపూరు మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షులు బొడ్డు మధుసూదన్ రెడ్డి, దందోలు నారాయణరెడ్డి, డాక్టర్ ఖాదర్ బాషా, వెంకటగిరి మున్సిపల్ చైర్మన్ నక్క భానుప్రియ, కలువాయి జడ్పీటీసీ అనిల్ రెడ్డి, పెద్ద ఎత్తున వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కౌలురైతులకు అన్నదాతసుఖీభవ వర్తింపజేయాలి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** కౌలు రైతులకు ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేయాలని జిల్లా కౌలురైతులసంఘ కార్యదర్శి గంటా లక్ష్మిపతి కోరారు. ఈమేరకు ఆయన ఆధ్వర్యంలో బుధవారం ఆత్మకూరు ఆర్డీవో కార్యాలయంలో పాలనాధికారి శ్రీనివాస్‌కు వినతిపత్రం సమర్పించారు. ఆత్మకూరు తాలూకాలో 50శాతం మంది కౌలురైతులు ఉన్నారని, వారికి సిసిఆర్ కార్డులు సక్రమంగా ఇవ్వడం లేదని ఆయన పేర్కొన్నారు. రుణాలు కూడా ఇవ్వడం లేదన్నారు. ప్రభుత్వం రైతులకు అన్నదాతసుఖీభవ పథకం ప్రకటించి ఒకో్రైతుకు ఏడాదికి 20వేల రూపాయలిస్తామన్నారని, ఆపథకంలో కౌలురైతుల విషయం లేదన్నారు. ప్రభుత్వం కౌలురైతులకు కూడా అన్నదాతసుఖీభవ పథకాన్ని వర్తింపజేయాలని, భూయజమాని సంతకం తొలగించి గ్రామసభలద్వారా కౌలురైతులను గుర్తించి గుర్తింపు కార్డులు ఇవ్వాలని, కౌలురైతులు సాగుదారుల పంటరుణాలు రీషెడ్యూల్‌చేసి కొత్తగా పంటరుణాలివ్వాలని లక్ష్మిపతి కోరారు. ఈకార్యక్రమంలో కౌలురైతుసంఘ అధ్యక్షుడు పి.పెంచలయ్య, పలువురు కౌలురైతుసంఘ ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లికానుక అందజేత

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని గండిపాళెం మార్గంలో గల క్రిష్టియన్పాళెంలో లేట్ బండారి బాబు రావు గురవమ్మల కుమార్తె ఎస్తేరు వివాహం సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సూచన మేరకు టీడీపీ నాయకులు బుధవారం కాకర్ల ఛారిటబుల్‌ఎస్టు ఆధ్వర్యంలో రూ.10 వేలు పెళ్లి కానుక అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ చింతనబోయిన బయ్యన్న, టీడీపీ నాయకులు రియాజ్, బొజ్జా నరసింహులు, నల్లిపోగు రాజా, గడ్డం వెంకటేశ్వర్లు, నరసింహా, మతకాల శ్రీనివాసులయాదవ్ తదితరులు పాల్గొన్నారు.